

# నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం
జాతీయ తెలుగు దిన పత్రిక
GSTIN 37AMRPM5719R1ZX
RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 77 | మంగళవారం 17 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3

## హైదరాబాద్ నార్సింగ్‌లో దారుణం

### ఆరేళ బాలికపై కామాంధుడి అత్యాచారం..హత్య 2లో

హైదరాబాద్ నగరంలోని నార్సింగిలో దారుణం చోటుచేసుకుంది. ఓ కామాంధుడు.. ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేశాడు. చాక్లెట్ ఇప్పిస్తానంటూ బాలికను నమ్మించి అత్యాచారం చేసి ప్రాణాలు తీశాడు. చిన్నారి ఆదివారం సాయంత్రం నుంచి కనిపించకపోవడంతో రాత్రి 10 గంటలకు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు

# పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఓ చరిత్ర

# తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం

# ఒక మనిషి త్యాగం .. ఒక జాతి గౌరవం



### స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం 2లో

### అహింసా మార్గంలో ఆంధ్ర రాష్ట్ర సాధనకు కృషి

### 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం

### అమరావతిలో ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు



### అమరజీవి పొట్టి శ్రీరాములు నివాళి అర్పించిన డిప్యూటి సిఎం పవన్ 2లో

తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సిలో తెలుగు ప్రజల ఇబ్బందులను ఆయన గుర్తించి.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళిగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని




### నివాళి అర్పించిన మంత్రి లోకేశ్ 2లో

అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతి లోని శాఖమూరులో 58 అడుగుల ఎత్తైన భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' అని మంత్రి సంబోధించారు. 'ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం. ఒక మనిషి మరణం ఒక రాష్ట్రం' అని అమరజీవి త్యాగాన్ని స్మరించుకున్నారు. 'అమరజీవి... చిరంజీవి' అని పేర్కొన్నారు.

## కటక్ ఆస్పత్రిలో దారుణం

### ఐసియులో చెలరేగిన మంటలు పదిమంది రోగుల దుర్మరణం


2లో

ఒడిషాలోని కటక్ ఆస్పత్రి ఐసీయూలో అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో రోగులు, సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. రోగులను ఐసీయూ నుంచి బయటికి తీసుకువెళ్లే

## మరికొన్నాళ్లు వంటగ్యాస్ సంక్షోభం

దేశంలో గ్యాస్ కోసం ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. కమర్షిల్ గ్యాస్ అస్సలు లభించడం లేదు. దీంతో హోట్ పరిశ్రమ కుదేలయ్యింది. దేశవ్యాప్తంగా హోటళ్లు మూతపడ్డాయి. కార్మికులు రోడ్డున పడ్డారు. తిరిగి క ట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తున్నారు. తీవ్ర కాలుష్యంతో ఢిల్లీలో కట్టె పొయ్యిలను అనుమతించని ప్రభుత్వం తిరిగి అక్కడ కట్టెల పొయ్యిలకు అనుమతించింది. దీంతో గ్యాస్ సంక్షోభం ఎంత తీవ్రంగా ఉందో తెలుసుకోవచ్చు. దీనికి ఎవరిని నిందించి కూడా ప్రయోజనం లేదు. ఉన్న గ్యాస్‌ను సరఫరా చేస్తున్నారు.





## ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

### గంట ముందుగానే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు

### అర గంట ముందుగానే లోపలికి అనుమతి 2లో

### క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి అనుమతి

### విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేశ్

## అమరజీవి విగ్రహంపైనా విమర్శలా

### దోపిడీ న ఏతలకు త్యాగాలు ఎలా రుచిస్తాయి

### వైసిపి నేతల తీరుపై మండిపడ్డ మంత్రి నిమ్మల


2లో

అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న విమర్శలు అత్యంత దుర్మార్గమని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. కేవలం దోపిడీలు, లూటీలకు అలవాటుపడిన వైసీపీ నేతలు, దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాల విలువ ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. సోమవారం అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

## మమతా బెనర్జీపై బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి పోటీ


2లో

## మోడీకి దాసోహమన్న జగన్: షర్మిల

ప్రధాని నరేంద్ర మోదీకి వైకాపా అధినేత జగన్‌మోహన్ రెడ్డి బానిసగా మారారని పీసీసీ చీఫ్ వై.ఎస్. షర్మిల అన్నారు. ఆముదాలవలస నియోజకవర్గం, కొర్లకోట గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసే నివాళు లర్పించారు. అనంతరం ప్రజల నుంచి వినతుల స్వీకరించారు.

ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి జెడీ శీలం, కిల్లి కృపారాణి, శ్రీకాకుళం జిల్లా సీపీసీ అధ్యక్షులు సనపల అన్నాజీరావుతోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 2లో



## సిఎం రేవంత్ అసమర్థత


2లో

### నీటి వాటాలను కోల్పోతున్నాం: హరీష్

తెలంగాణకు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని ప్రతిసారి ఎత్తిచూపు తున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గోదావరి, కృష్ణా జలాల హక్కుల్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని చెప్పారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం తెదేపా చేతిలో కీలుబొమ్మగా మారిందని ఆక్షేపించారు.

## ఏమిటీ అర్ధరాత్రి బదిలీలు...?


2లో

పశ్చిమ బెంగాల్‌లో కీలక ఉన్నతాధికారులను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) బదిలీ చేయడంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అర్ధరాత్రి వేళ ఈ బదిలీలు చేపట్టడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కనుసన్నల్లోనే ఈసీ పనిచేస్తోందని, ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని ఆరోపించారు. సోమవారం అర్ధరాత్రి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నందిని చక్రవర్తి, హోం సెక్రటరీ జేపీ మీనాలతో పాటు డీజీపీ, కోల్‌కతా పోలీస్ కమిషనర్‌ను ఈసీ బదిలీ చేసింది. దీనిపై మమత ఘాటుగా స్పందించారు. "అర్ధరాత్రి ఒంటి గంటకు నాకు మెసేజ్ వచ్చింది. ఇలాంటి చర్యలు ఎప్పుడైనా చూశారా? చీఫ్ సెక్రటరీ ఒక బెంగాలీ మహిళ. ఆమెను తొలగించారు. వీళ్లు బెంగాలీలకు, మహిళలకు వ్యతిరేకులు" అంటూ కేంద్రంపై మండిపడ్డారు.

## అమరజీవి విగ్రహంపైనా విమర్శలా

ఈ సందర్భంగా వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాలనపై, ఆయన వ్యక్తిత్వంపై నిమ్మల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ద్రోహం, ఎవరికీ సాయం చేయకూడదనేది జగన్ డీఎన్ఏలోనే ఉంది. సొంత తల్లి, చెల్లిని కూడా మోసం చేసిన చరిత్ర ఆయనది. గత ఐదేళ్ల పాలనలో జగన్ ప్రభుత్వం సుమారు రూ.14 లక్షల కోట్ల అప్పులు చేసి, ఏపీ ఆర్థిక వ్యవస్థను కుప్ప కూల్చారు. రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టి అడ్డగోలుగా అప్పులు చేశారు. ఆ నిధులు ఎక్కడికి వెళ్లాయో జగన్ సమాధానం చెప్పాలి. పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేస్తే.. జగన్ అధికారం కోసం ఆస్తులను, వ్యవస్థను దోచుకున్నారు. త్యాగధనుల విగ్రహాలపై విమర్శలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట. వైసీపీ హయాంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, ప్రజల సొమ్మును రక్షిస్తాం' అని అన్నారు.

## మద్యం కేసులో అవినాశ్ రెడ్డి సుదీర్ఘ విచారణ

వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో నిందితుడు ముప్పిడి అవినాశ్‌రెడ్డి (ఏ7) తొలిరోజు విచారణ ముగిసింది. దాదాపు 7 గంటలపాటు సిట్ అధికారులు అతడిని ప్రశ్నించారు. వైద్య పరీక్షల తర్వాత గుంటూరు జైలుకు తరలించారు. మంగళ, బుధవారం కూడా అవినాశ్‌ను సిట్ అధికారులు విచారించనున్నారు. నిందితుడి నుంచి కీలక సమాచారం రాబట్టాల్సి ఉందని.. ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని గతంలో సిట్ అధికారులు ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఇరుపక్షాల వాదనలు ముగియడంతో.. ఈ నెల 16, 17, 18 తేదీల్లో సిట్ అధికారులు కస్టడీకి తీసుకుని విచారించేందుకు ఇటీవల అనుమతించారు. ఈ క్రమంలోనే ఇవాళ సిట్ అధికారులు అతడిని విచారించి.. పలు వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది.

## పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఓ చరిత్ర

అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఒక చరిత్ర అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం చేశామని చెప్పారు. అహింసా మార్గంలో ఆయన ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాముల త్యాగం ఈ తరం వాళ్లు తెలుసుకోవాలన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో అమరజీవి పొట్టి శ్రీరాముల 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, టీజీ భరత్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తుళ్లూరు సమీపంలో 6.8 ఎకరాల్లో నిర్మిస్తున్న స్మృతివనంలో అమరజీవి 125వ జయంతి వేడుకలను భారీస్థాయిలో నిర్వహించడానికి ఆర్యవైశ్య సంఘాలు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పొట్టి శ్రీరాములు అందరివాడని భావించి.. ప్రతి ఒక్కరూ ఈ విగ్రహావిష్కరణ కోసం కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి పూర్తయితే ఈ విగ్రహం మరింత అద్భుతంగా కనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. స్ఫూర్తికి మారు పేరు ఆర్యవైశ్య సంఘమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో పొట్టి శ్రీరాములు పనిచేశారని తెలిపారు. అలాగే అనేక సామాజిక ఉద్యమాల్లో ఆయన భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారని చెప్పారు. ఇక రాజధాని అమరావతి నిర్మాణంలో ఎంతోమంది రైతుల త్యాగం ఉందన్నారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాల భూమి ఇచ్చారని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారీ ల్యాండ్ పూలింగ్‌కు సహకరించారని వివరించారు. రాజధాని లేని రాష్ట్రంలో వైసీపీ.. మూడు ముక్కలాట ఆడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని గత పాలకులు స్మశానం అని అవహేళన చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఆయన భారీ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. 6 నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారని వివరించారు. రెండో దశ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ విగ్రహం కోసం 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ వినియోగించారని సీఎం చంద్రబాబు చెప్పారు. గత ప్రభుత్వం పాలనతో బ్రాండ్ దెబ్బతిన్నదని.. తెలుగు జాతి ఇబ్బంది పడిందని గుర్తించి తాను, పవన్ కళ్యాణ్ ఇద్దరం కలసి నిలబడి.. బీజేపీతో కలిసి కూటమిగా జత కట్టామని వివరించారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అమరావతిని మూడు ఏళ్లలో ఒక స్థాయికి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో ఖర్చు ప్రభుత్వం డబ్బు కాదని.. ఇది ల్యాండ్ మానిటైజేషన్ ప్రాజెక్ట్ అని ఏపీ సీఎం వివరించారు. అమరావతి వల్ల సంక్షేమం సక్రమంగా జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మొన్నటి వరకూ ఆర్య వైశ్యులు వ్యాపారాలు చేసుకోవాలన్నా భయపడుతూ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. రూ. 10 సంపాదిస్తే అందులో రూ.2 దానం చేసేది ఆర్య వైశ్య కులమని తెలిపారు. ఆర్య వైశ్యులను అనేక విధాలుగా పిలుస్తారని.. అందరిని అదే పేరుతో పిలచేలా త్వరలోనే జీవో జారీ చేస్తామని ప్రకటించారు. పొట్టి శ్రీరాములకు నిజమైన నివాళి ఇవ్వడమంటే.. ఏపీని నెంబర్ వన్‌గా నిలపడమేనని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం

ఏర్పాటు చేశారు. ఆయన 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పొట్టి శ్రీరాములు మన గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహానుభావుడని అన్నారు. స్వాతంత్ర్య సమర కాలంలో మహాత్మా గాంధీ 'నా వెంట 11 మంది ఉంటే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను' అన్న మాటలను గుర్తుచేశారు. అలాంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఒక మనిషి త్యాగం ..ఒక జాతి గౌరవం

ఈ విగ్రహానికి 'ఏపీ ఆత్మగౌరవం స్టాట్యూ ఆఫ్ సాక్రి÷ల్గ÷స్' అనే పేరు పెట్టాలని కోరినట్లు లోకేశ్ తెలిపారు. యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను కలసి హామీ ఇచ్చానని.. 'అమరావతిలోనే పొట్టి శ్రీరాములు విగ్రహం పెడతామని చెప్పి.. చేసి చూపించాం' అని మంత్రి గుర్తుచేశారు. ఒక రోజు ఉపవాసం చేయాలంటే ఇబ్బంది పడతామని... కానీ తెలుగు ప్రజల కోసం, జాతి కోసం పొట్టి శ్రీరాములు దీక్ష చేశారన్నారు. ఈ చరిత్రను భావితరాలు గుర్తుపెట్టుకునే విధంగా ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేశామని వెల్లడించారు. అనుకున్న సమయానికి విగ్రహం సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. ఆర్యవైశ్య సోదరులను ఆదర్శంగా తీసుకోవాలని సీఎం క్యాబినెట్‌లో చెప్పానని లోకేశ్ పేర్కొన్నారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం అమరజీవి కృషి చేశారని తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే యువగళం పాదయాత్ర చేశానని చెప్పుకొచ్చారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం మొదటి అడుగు ఆయనే వేశారన్నారు. పొట్టి శ్రీరాములు పేరుతో ఒక కాయిన్ రిలీజ్ చేయాలని కోరానని.. కేంద్రంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## కటక్ ఆస్పత్రిలో దారుణం

క్రమంలో పలువురు సిబ్బందికి కూడా కాలిన గాయాలయ్యాయి. ఒడిశాలోని కటక్ సిటీ లోగల ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కటక్‌లోని ఎస్‌సీబీ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆస్పత్రి ట్రామా కేర్ విభాగం ఐసీయూలో ఆదివారం అర్ధరాత్రి మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 10 మంది రోగులు దుర్మరణం పాలయ్యారు. మరో 11 మందికి గాయాలయ్యాయి. ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు సీఎం ప్రకటించారు. అదేవిధంగా ఈ అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. ఈ తెల్లవారుజామున 2.30 నుంచి 3.00 గంటల మధ్య సమయంలో ప్రమాదం జరిగిందని ఆస్పత్రి సిబ్బంది చెబుతున్నారు. మంటలు చెలరేగగానే తాము రోగులను ఐసీయూ నుంచి బయటికి తీసుకొచ్చే ప్రయత్నాలు చేశామని తెలిపారు. ఘటన సమయంలో ఐసీయూలో ఆ పక్కన ఉన్న వార్డులో మొత్తం 23 మంది రోగులు చికిత్స పొందుతున్నారని, వారిని తరలిస్తుండగా అప్పటికే ఏడుగురు రోగులు ప్రాణాలు కోల్పోయారని, మరో ముగ్గురు తరలించే క్రమంలో మృతిచెందారిని ఐసీయూ సిబ్బంది వెల్లడించారు. ఐసీయూ నుంచి రోగులను తరలించే క్రమంలో సిబ్బందిలో కూడా 11 మంది గాయపడ్డారని తెలిపారు.

## మమతా బెనర్జీపై బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి పోటీ

పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై బీజేపీ అభ్యర్థిగా ప్రతిపక్ష నేత సువేందు అధికారి పోటీ చేయనున్నారు. పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో పోటీ చేసే తమ అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను బీజేపీ విడుదల చేసింది. కోల్‌కతా నడిబొడ్డున ఉన్న భవానీపూర్ నియోజకవర్గం నుంచి సువేందు పోటీ చేయనున్నారు. 2011 నుంచి ఈ నియోజకవర్గంలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీయే విజయం సాధిస్తూ వస్తోంది.

అటు, కేరళ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ 47 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ నేమమ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. మరో కేంద్ర మాజీ మంత్రి మురళీధరన్‌కు తొలి జాబితాలో చోటు దక్కింది. గత లోక్ సభ ఉప ఎన్నికలో వయనాడ్‌లో ప్రియాంక గాంధీపై పోటీ చేసిన నవ్య హరిదాస్ ఈసారి అసెంబ్లీకి పోటీ చేస్తున్నారు.

# మరికొన్నాళ్లు వంటగ్యాస్ సంక్షోభం

పానిక్ బుకింగ్స్ వల్ల చాలామందికి ఇబ్బంది ఎదురవుతోంది. అలాగే సిలిండర్లను బ్లాక్‌లో అమ్ముకుంటున్నారు. దీనికి ముందుగా చెక్ పెట్టాలి. గ్యాస్ సరఫరాలపై విజిలెన్స్ నిఘా పెట్టాలి. నల్లబజారుకు తరలకుండా చూడాలి. అలాగే హోటల్ పరిశ్రమను ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ఈ క్రమంలో రెండు ఇంధన నౌకలు హర్మూజ్ జలసంధి దాటి భారత్ చేరుకున్నాయి. ఇది కొంత ఊరటనిచ్చే అంశం. పర్షియన్ గల్ఫ్ నుంచి బయటకు వెళ్లే ఏకైక సముద్ర మార్గమైన హోర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. జలసంధి నిండా వందలాది ట్యాంకర్లు నిలిచిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో బ్రెంట్ క్రూడ్ చమురు ధర యుద్ధానికి ముందు బ్యారెల్‌కు 65 అమెరికన్ డాలర్లుగా ఉండగా, ఇప్పుడది వంద డాలర్లకు పెరిగింది. ఇదే పరిస్థితులు కొనసాగితే రానున్న రోజుల్లో ధర మరింతగా పెరగడం ఖాయమన్న విశ్లేషణలు వస్తున్నాయి. ఇరాన్‌కు సమీపంలోని 33 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ జలసంధి ద్వారానే ప్రపంచ చమురు, సహజ వాయువు సరఫరాలో దాదాపు ఐదవ వంతు సాగుతుంది. మన దేశం రోజుకు సగటున 40 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకుంటూ ఉండగా, అందులో 55 శాతం దీని ద్వారానే వస్తోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడితో మన దేశానికి తీవ్రమైన ఇంధన సంక్షోభం తప్పదన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటూ ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమ ఆసియా అంతా యుద్ధ మేఘాలు విస్తరిస్తున్నాయి. అమెరికా ఇరాన్‌పై చేసిన దాడి 16వ రోజుకు చేరుకుంది. ప్రతి బ్యారెల్ చమురు ధరలో ఒక డాలర్ పెరుగుదల చోటుచేసుకున్నా, భారత్‌పై సంవత్సరానికి 200 కోట్ల రూపాయల అదనపు దిగుమతి భారం పడుతుందని అంచనా! అధికారిక సమాచారం ప్రకారం 2024–25లో చమురు దిగుమతుల కోసం మన దేశం సుమారుగా 11.5 లక్షల కోట్ల రూపాయల (137 బిలియన్ డాలర్లు)ను ఖర్చు చేసింది. ఏకపక్షంగా యుద్ధానికి కాలుదువ్విన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'ప్రస్తుతం నాలుగు నుండి ఐదు వారాలు' కొనసాగవచ్చని చెబుతున్నారు. ఇరాన్ ప్రతిఘటన తీరును గమనిస్తున్న పరిశీలకులు యుద్ధం అంతకన్నా ఎక్కువ రోజులే సాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా పెరిగే దిగుమతి ఖర్చుల వల్ల విదేశీ లోటు పెరిగి వాణిజ్య సమతుల్యతను దెబ్బతీస్తుందని, రూపాయిపై ఒత్తిడి పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు రూపాయి విలువ గణనీయంగా పడిపోయింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి దేశీయ ట్రేడ్ సూచికలు పతనోన్ముఖానే వున్నాయి. మరోవైపు మన దేశం వద్ద ఉన్న చమురు నిల్వలు మరో 40–45 రోజుల వినియోగానికి మాత్రమే సరిపోతాయంటూ వస్తున్న వార్తలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మనకు పొరుగునే ఉన్న చైనా వద్ద దాదాపు ఆరునెలలకు సరిపడే నిల్వలు ఉండటం అక్కడి పాలకుల ముందు చూపునకు నిదర్శనం. రష్యా నుండి దిగుమతులుతగ్గాయి. ఇప్పుడు ఇరాన్‌పై అమెరికా చేసిన దాడి, హోర్ముజ్ జలసంధి మూసివేతతో మన దేశ ఇంధన భద్రత ప్రశ్నార్థకంగా మారినప్పటికీ ఇరాన్ భారత్ పట్ల అనుకూలత ప్రదర్శించింది. 40 రోజులకు సరిపడే నిల్వలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ యుద్ధ తీవ్రత కొనసాగితే పెట్రో ధరలు పెరగక తప్పవన్న ఆందోళన వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే దాని ప్రభావంతో నిత్యావసర వస్తువులతో పాటు, అన్ని రకాల వినియోగ సరుకుల మీద ఉంటుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అదే జరిగితే, దేశ వ్యాప్తంగా సామాన్యుల కష్టాలు మరింత పెరగుతాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇంధన సంక్షోభాలను ఎదుర్కొనేందుకు చమురు సరఫరా వనరులను విస్తరించేందుకు కేంద్రం తక్షణం చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా హోటల్ పరిశ్రమలను ఆదుకోవాల్సి ఉంది. అయితే పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా దేశంలో వంటగ్యాస్‌కు డిమాండ్ అమాంతం పెరిగిందని కేంద్రప్రభుత్వం అంగీకరించింది. అయినప్పటికీ వంట గ్యాస్ పంపిణీలో ఇబ్బంది లేదని భరోసా ఇచ్చింది. దేశీయంగా వంట గ్యాస్ ఉత్పత్తి 30శాతం మేర పెంచినట్లు తెలిపింది. వాణిజ్య సిలిండర్ల కొరత ఉండడంతో హోటళ్లు, ఆహార పరిశ్రమ ఇబ్బందులు పడుతోందని అంగీకరించారు. అందువల్ల వాణిజ్య సిలిండర్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించామని చెప్పారు. ప్రాధాన్య క్రమంలో అవి పంపిణీ చేస్తాయని తెలిపారు.

ఆస్పత్రులు, విద్యా సంస్థలకు వంట గ్యాస్‌ను అందజేస్తామని ప్రకటించారు. ఇక, ఇళ్లకు పైపుల ద్వారా సరఫరా అయ్యే పైప్డ్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్‌జీ), వాహనాలకు వినియోగించే కంప్రెస్డ్ న్యాచురల్ గ్యాస్ (సీఎన్‌జీ)ల సరఫరాకు ఎలాంటి అంతరాయాలు లేవని తెలిపింది. పీఎన్‌జీ కనెక్షన్ ఉన్న వారికి గ్యాస్ సిలిండర్‌ను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తంగా ఈ సంక్షోభం ఇంకెంతకాలం అన్నది యుద్ధ తీవ్రతను బట్టి మాత్రమే మారుతుందన్నది నిజం.

## ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

ఎపిలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం నాడు ప్రారంభం అయ్యాయి. గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని విద్యా శాఖ అధికారులు సూచించడంతో గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను వారి తల్లి తండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు వెంట వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకొచ్చారు. బస్సులో, ఆటోల్లో, బైక్ లు మీద తల్లి తండ్రులు, ప్రైవేటు స్కూళ్లు యాజమాన్యాలు విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు హాల్ టికెట్స్ నెంబర్ ఆధారంగా రూం కేటాయింపు చూసుకున్నారు. అనంతరం ఆరగంట ముందు విద్యార్థులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించారు. విద్యార్థులు దగ్గర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నాయా అనేది చెక్ చేసి పరిశీలించి లోపలికి పంపించారు. బాలురకు పురుషులు, బాలికలకు స్త్రీ సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ 1వ తేదీతో ఈ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. ఈ పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థుల హాల్ టికెట్ చూపించి, ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు ఉచితంగా చేరుకోవచ్చు. ఈ ఏడాది మొత్తం 6,40,916 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు.విద్యార్థులు వెంట వచ్చిన తల్లి తండ్రులు,ఉపాద్యాయులు స్నేహితులు బెస్ట్ ఆఫ్ లక్ చెబుతూ వారికి ధైర్యం చెబుతూ శుభాకాంక్షలు తెలియజేసారు. పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఏ మాత్రం ఒత్తిడికి గురికావద్దు. ప్రశాంతంగా ఉండండి అంటూ విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. ఈ పరీక్షల్లో 100 శాతం మీ ప్రతిభను ప్రదర్శించే సమయం ఇదని విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ప్రణాళికాబద్ధంగా పరీక్షలు రాయండంటూ వారికి ఆయన స్పష్టం చేశారు. విజయం మీదే. ఆల్ ది బెస్ట్ అంటూ వారికి మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా 10వ తరగతి విద్యార్థులకు మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు.

## ఏమిటీ అర్ధరాత్రి బదిలీలు...?
## కేంద్ర ఎన్నికల సంఘంపై మమత ఆగ్రహం

గతంలో అధికారుల బదిలీకి ముందు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముగ్గురి పేర్లతో జాబితాను ఈసీ కోరేదని, కానీ ఈసారి ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని మమత ఆరోపించారు. "ఇదేమైనా ఢిల్లీ లడ్డూ అనుకుంటున్నారా? ఇది వాళ్ల జాగీరా?" అని ప్రశ్నించారు. డీజీపీగా ఉన్న పీయూష్ పాండే బెంగాలీ కాదని, ఆయనను కూడా తొలగించారని గుర్తు చేశారు. బీజేపీకి అనుకూలంగా పనిచేసే వారిని మాత్రమే ఎంపిక చేసుకుంటున్నారని విమర్శించారు. వంటగ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ కోల్‌కతాలో నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. "మీరు అన్నీ మార్చండి.. అయినా సరే బెంగాల్‌లో ప్రభుత్వం మారదు. ఇది నా మాట" అని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రి శశి పంజా ఇంటిపై దాడి జరిగినట్లే, తన నివాసంపై కూడా దాడి చేసే అవకాశం ఉందని మమత ఆందోళన వ్యక్తం చేశారు. "ధైర్యం ఉంటే వచ్చి దాడి చేయండి. మేం ఎదుర్కొంటాం" అని సవాల్ విసిరారు. అదే సమయంలో, ప్రజలు సంయమనం పాటించాలని, రెచ్చగొట్టే చర్యలకు లొంగవద్దని సూచించారు.

## సిఎం రేవంత్ అసమర్థత

హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీడబ్ల్యూసీ మీటింగ్‌కు వెళ్లటం లేదంటూనే.. ఏపీ డిమాండ్లకు సంతకం చేసి వస్తున్నారని విమర్శించారు.ఇటీవల జరిగిన సీడబ్ల్యూసీ మీటింగ్ అజెండా మొదటి అంశం... పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు. అజెండాలో నల్లమల సాగర్ లేకపోతేనే మీటింగ్‌కు వస్తామని చెప్పి, తర్వాత వెళ్లిపోయి తెలంగాణను మోసం చేశారు. రాష్ట్రాల మధ్య గోదావరి జలాల పంపిణీయే జరగలేదని సీడబ్ల్యూసీ సమావేశంలో జీఆర్ఎంబీ చెప్పింది. జలాల పంపిణీ జరగలేదని జీఆర్ఎంబీ ఎలా చెబుతుంది? గోదావరిలో నీటి కేటాయింపులు జరగకపోతే.. ప్రాజెక్టులకు అనుమతి ఎలా ఇస్తున్నారని అన్నారు. గోదావరి బేసిన్‌లో వివిధ రాష్ట్రాలు చేపట్టిన 76 ప్రాజెక్టులకు అనుమతి ఎలా ఇచ్చారు? సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతోందని హరీశ్‌రావు విమర్శించారు.

## హైదరాబాద్ నార్సింగ్‌లో దారుణం

ఫిర్యాదు చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌లో బాలికను కామాంధుడు తీసుకెళ్తున్న దృశ్యాలను గుర్తించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గుండెల్ని పిండేసే ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. మానవత్వం అనే విషయాన్ని మంట కలుపుతూ కేవలం ఆరేళ్ల వయసున్న ఓ చిన్నారిపై అత్యాచారం చేసి, ఆపై గొంతు నులిమి హత్య చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. సమాచారం మేరకు నార్సింగిలో నివసించే ఆరేళ్ల బాలిక ఆదివారం సాయంత్రం ఇంటి బయట ఆడుకుంటూ ఉంది. అయితే ఉనట్లుంది కనిపించకుండా పోయింది. చుట్టుపక్కల ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో, ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చిన్నారి అదృశ్యంపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాధితురాలి ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. ఈ క్రమంలో ఒక వ్యక్తి బాలికకు చాక్లెట్ ఇప్పిస్తానని నమ్మించి, తన వెంట తీసుకువెళ్తున్న దృశ్యాలు రికార్డయ్యాయి. ఈ ఆధారాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి, కొద్దిసేపటికే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు తన దారుణానికి పాల్పడినట్లు అంగీకరించాడు. బాలికపై లైంగిక దాడికి పాల్పడి, ఆపై ఎక్కడ దొరికిపోతానో అన్న భయంతో ఆమెను దారుణంగా హత్య చేసినట్లు తెలిపాడు. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో నిందితుడు చూపిన ప్రాంతంలో పోలీసులు బాలిక మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఉన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా వేగంగా విచారణ చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు. అయితే బాలిక మృతితో కుటుంబం కన్నీరుమున్నీరయ్యింది.

## రైతన్న వద్దకే ప్రభుత్వం.. లాభసాటి వ్యవసాయమే లక్ష్యం

**అమరావతి/ఎన్టీఆర్ జిల్లా బ్యూరో చీఫ్, మార్చి 16: నంది పత్రిక** రాష్ట్రంలోని ప్రతి రైతు వద్దకే ప్రభుత్వం వెళ్లి లాభసాటి వ్యవసాయం దిశగా మార్గనిర్దేశం చేయడమే లక్ష్యంగా "రైతన్న.. మీకోసం" కార్యక్రమాన్ని చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలోని గొల్లపూడిలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తో కలసి రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. స్థానిక రైతులతో కలసి గ్రామంలో తిరుగుతూ కరపత్రాలను రైతులకు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతన్నా మీకోసం" కార్యక్రమంలో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే పంచసూత్రాల అమలుతో రాష్ట్ర వ్యవసాయానికి కొత్త ఊపిరి పోస్తున్నామని తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, 62 శాతం జనాభా వ్యవసాయ,అనుబంధ రంగాలపై ఆధారపడిన రాష్ట్రంలో రైతును "రాజు"గా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈనెల 16వ తేదీ నుండి 22వ తేదీ వరకు రైతులకు మద్దతుగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల అభివృద్ధి కోసం ఐదు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలోని రిజర్వాయర్లలో సుమారు 80 శాతం నీటి నిల్వలు ఉన్నాయని, కాలువల మరమ్మతులు పూర్తి చేసి సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మార్కెట్‌లో అధిక ధరలు లభించే పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుతో పాటు మండవల్లిలో నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వ్యవసాయానికి అవసరమైన పలు ఇన్ పుట్ పరికరాల దిగుమతిలో కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాటిని కూడా అధిగమించి రైతులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.20,000 ఆర్థిక సహాయాన్ని మూడు విడతల్లో జమ చేసామని, సీఎం చంద్రబాబు బటన్ నొక్కిన గంటలోనే 99.75 శాతం మంది రైతుల ఖాతాల్లో నగదు జమ అయిందని తెలిపారు. మే 15 నుంచే ఖరీఫ్ సీజన్ ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, రిజర్వాయర్లలో నీరు ఉన్న నేపథ్యంలో రెండు నెలల ముందుగానే సాగు మొదలుపెడితే అకాల వర్షాల నుంచి పంటలను కాపాడుకోవచ్చని రైతులకు సూచించారు. ఈ ఏడాది వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలని రైతులకు సూచించారు. ఈ నెల 25న ముఖ్యమంత్రి ఒక సచివాలయాన్ని సందర్శించి "రైతన్న.. మీకోసం" కార్యక్రమాన్ని ముగిస్తారని మంత్రి తెలిపారు.



# శ్రీశైలం దేవస్థానంలో ఉగాది మహోత్సవములు ప్రారంభం







**శ్రీశైలం మార్చి 16(నంది పత్రిక)** ఐదురోజులపాటు (16.03.2026 నుండి 20.03.2026) నిర్వహింపబడే ఉగాది ఉత్సవాలు (16.03.2026) ప్రారంభమయ్యాయి. కాగా ఈ ఉదయం ఆలయ ప్రాంగణంలో ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలు ఆగమశాస్త్రానుసారం జరిపించబడ్డాయి. ఈ సందర్భంగా శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి.

**యాగశాల ప్రవేశం :** ఉత్సవ నిర్వహణలో భాగంగా ముందుగా కార్యనిర్వహణాధికారి స్థానాచార్యులు (అధ్యాపక), అర్చకస్వాములు, వేదపండితులు, అధికారులు సంప్రదాయబద్ధంగా ఆలయ ప్రాంగణంలో స్వామివార్ల యాగశాల ప్రవేశం చేశారు.

**వేదస్వస్తి :** ఆలయప్రవేశం చేసిన వెంటనే వేదపండితులు వేదపారాయణలు చేసి వేదస్వస్తి నిర్వహించారు.

**శివసంకల్పం :** వేదపఠనం అయిన వెంటనే స్థానాచార్యులు ( అధ్యాపక) , అర్చకస్వాములు, వేదపండితులు, లోకక్షేమాన్నికాంక్షిస్తూ ఉత్సవ సంకల్పాన్ని పఠించారు. దీనికే శివసంకల్పం అని పేరు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించ కుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు జరగకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన, ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండితులు సంకల్పపఠనం చేశారు.

**గణపతి పూజ :** సంకల్పపఠనం తరువాత ఉత్సవాలు నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది.

పుణ్యాహవచనం :

గణపతిపూజ తరువాత పుణ్యాహవచనం జరిపించబడింది. వృద్ధి మరియు అభ్యుదయాల కోసం ఈ పుణ్యాహవచనం జరిపించబడుతుంది.

**చండీశ్వరపూజ :** సంకల్పపఠనం తరువాత చండీశ్వరపూజ జరిపించబడింది. ఈ ఉత్సవాలు క్షేత్రపాలకుడైన వీరభద్రస్వామి పర్యవేక్షణలో, శివపరివార దేవతలలో ఒకరైన చండీశ్వరుని నాయకత్వంలో నిర్వహించబడుతాయని చెప్పబడుతోంది. అందుకే యాగశాల ప్రవేశం తరువాత చండీశ్వరునికి ప్రత్యేకంగా పూజాదికాలు జరపించడం సంప్రదాయం.

**కంకణ పూజ, కంకణధారణ** చండీశ్వరపూజ తరువాత కంకణాలకు (రక్షాబంధనాలకు) శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత అధికారులు, అర్చకస్వాములు కంకణాలను ధరించారు.

**ఋత్విగ్వరణం :** కంకణధారణ తరువాత ఋత్విగ్వరణం నిర్వహించబడింది. ఉత్సవాలలో ఆయా వైదిక కార్యక్రమాలు నిర్వహించమని ఋత్విక్కులను ఆహ్వానిస్తూ వారికి దీక్షావస్త్రాలను అందజేసే కార్యక్రమానికే ఋత్విగ్వరణం అని పేరు.

**అఖండస్థాపన :** ఋత్విగ్వరణం తరువాత అఖండదీపస్థాపన చేయబడింది. అనంతరం వాస్తుపూజ చేయబడింది.

**రుద్రకలశస్థాపన :** వాస్తు హోమం తరువాత మండపారాధన చేసి ప్రత్యేక కలశస్థాపన చేయబడింది. కలశస్థాపన తరువాత కలశార్చన జరిపించబడింది. తరువాత పంచావరణార్చనలు నిర్వహించబడ్డాయి. అనంతరం లోకకల్యాణం కోసం జపానుష్ఠానాలు జరిపించబడ్డాయి.

**అంకురార్పణ :** ఉత్సవాల మొదటిరోజు సాయంకాలం జరిగే అంకురార్పణకు ఎంతో విశేషముంది. ఈ కార్యక్రమములో ఆలయ ప్రాంగణంలోని నిర్ణీత పునీత ప్రదేశములోని మట్టిని సేకరించి యాగశాలకు తీసుకువస్తారు. దీనినే "మృత్సంగ్రహణం" అంటారు. తరువాత ఈ మట్టిని తొమ్మిది పాలికలలో (మూకుళ్ళలో) నింపి, దాంట్లో నవధాన్యాలను పోసి, ఆ మట్టిలో మొలకెత్తించే పనిని ప్రారంభిస్తారు. ఈ అంకురారోపణ కార్యక్రమానికి చంద్రుడు అధిపతి, శుక్లపక్ష చంద్రునివలే పాలికలలోని నవధ్యాన్యాలు సైతం దినదినాభివృద్ధి చెందాలని ప్రార్థిస్తారు. పాలికలలో రోజూ నీరు పోసి నవధాన్యాలు పచ్చగా మొలకెత్తేలా చూస్తారు. అలంకారాలను ఆరోపింపజేసే కార్యక్రమం కాబట్టే దీనికి అంకురార్పణ అని పేరు. ఈ ప్రారంభ పూజా కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండితులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**భృంగివాహనసేవ** ఈ ఉత్సవాలలో భాగంగానే ఈ సాయంకాలం స్వామిఅమ్మవార్లకు భృంగివాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను భృంగివాహనసేవపై వేంచేబు చేయించి విశేషంగా అలంకార మండపములో పూజాదికాలు జరిపించబడుతాయి. తరువాత గ్రామోత్సవం నిర్వహించబడుతుంది. భృంగివాహనాధీశులైన శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించడం వలన పనులలో ఏకాగ్రత లభిస్తుందని, పాపాలు హరించబడుతాయని చెప్పబడుతోంది.

**మహాలక్ష్మీ అలంకారం** ఉత్సవాలలో భాగంగా (16.03.2026) శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తికి మహాలక్ష్మీ అలంకారం గ్రామోత్సవం జరుగనున్నాయి. చతుర్భుజాలు గల ఈ దేవిపై రెండు చేతులలో పద్మాలను, క్రింది చేతులలో కుడివైపున అభయ హస్తం, ఎడమ వైపు వరముద్రతో దర్శనం ఇవ్వనున్నారు. మహాలక్ష్మీ స్వరూపాన్ని దర్శించడం వలన శత్రుబాధలు నివారించబడి, సకల శుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది. అదే విధంగా గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంభాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్ర డోలు కుణిత, జాంజ్ పథక్ (కర్ణాటక డోలు) కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గౌరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలు గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి.





# దూడలలో మరణాల నివారణకు టీకాలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 16 :** దూడలలో మరణాలను నివారించి ఆరోగ్యంగా ఎదిగేందుకు వ్యాధి నిరోధక టీకాలు ఎంతో ఉపయోగపడతాయని పశువైద్యాధికారి అనూష పేర్కొన్నారు. సోమవారం బండి ఆత్మకూరు, సంత జుటూరు గ్రామాలలోని పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా పశువైద్యాధికారి అనూష మాట్లాడుతూ పాడి పశువులలో వ్యాధి నిరోధించి పాల ఉత్పత్తి తగ్గకుండా క్రమబద్ధీకరించవచ్చునని అన్నారు. మగ పశువులలో పని సామర్థ్యం తగ్గకుండా కాపాడుకోవచ్చునని అన్నారు. బండి ఆత్మకూరులో 500 సంతూర్ గ్రామంలో 200 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని వైద్యాధికారి అనూష పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఎల్ఓ రామాంజనేయులు విఏ ఆహాలు జయశ్రీ అర్జున్ సతీష్ శివశంకర్ రెడ్డి గోపాలమిత్రాలు శంకర్, పీరు బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**పార్నపల్లెలో :** పార్నపల్లెలో సోమవారం గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. 600 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి జ్యోత్స్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆహాలు సమీరా, ఉమా,ప్రసన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు గారి సేవలు చిరస్మరణీయం

**- అమరావతిలో 06 ఎకరాల విస్తీర్ణంలో 58 అడుగుల ఎత్తైన పొట్టి శ్రీరాములు గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి వారి సేవలను కూటమి ప్రభుత్వం ఘనంగా స్మరించుకుంటోంది -చీవీణ ఫిరోజ్**



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 16 ( నంది పత్రిక )** అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ గేట్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చీవీణ ఫిరోజ్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చీఎం ఫిరోజ్ గారు మాట్లాడుతూ, అమరజీవి పొట్టి శ్రీరాములు గారు 1901 మార్చి 16న మద్రాసులో జన్మించారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారని, అనంతరం 194142 సంవత్సరాల్లో జరిగిన సత్యాగ్రహాలు మరియు క్విట్ ఇండియా మూవ్మెంట్ ఉద్యమాల్లో పాల్గొని పలుమార్లు జైలుశిక్ష అనుభవించారని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన త్యాగ ఫలితంగానే 1953 నవంబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. ప్రజల కోసం తమ జీవితాలను అర్పించిన మహనీయులను ఎల్లప్పుడూ స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అమరావతిలో 6 ఎకరాల విస్తీర్ణంలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసి వారి సేవలను ఘనంగా స్మరించుకుంటున్నామని చీఎం ఫిరోజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాం సుందర్ లాల్, వైశ్య సంఘం అధ్యక్షులు బింగుమళ్ల శ్యాం సుందర్ గుప్తా, వైశ్య సంఘం నాయకులు సి.హరి, సుధాకర్, వద్దే జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# రంజన్ మాసంలో దాన ధర్మాలు చేయడం పూర్వజన్మ సుకృతం.





**ప్రతి ఏటా పేద ప్రజలకు 500 మందికి రంజాన్ తొఫా పంపించి. పండుగ పూట పేదల కళ్లలో ఆనందం...మా కుటుంబానికి వారి ఆశీస్సులు లభిస్తాయి.**

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 16 ( నంది పత్రిక )** రంజాన్ పండుగ మాసంలో పేద ప్రజలకు ధన ధర్మాలు చేయడం పూర్వ జన్మ సుకృతమని రాష్ట్ర విత్తనాభివృద్ధి సమస్త మాజీ చైర్మెన్ ఏవీ సుబ్బారెడ్డి,టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్ పేర్కొన్నారు.నంద్యాల పట్టణం నూనెపల్లి లో ఆవాజ్ కమిటీ అధ్యక్షులు ఎస్,ఏ బాబుల్లా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంజాన్ తొఫా పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏవీ సుబ్బారెడ్డి, ఎన్.ఎం.డి.ఫిరోజ్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా 500 మంది పేదలకు పండుగకు అవసరమైన నిత్యావసర వస్తువుల కిట్ లను ముఖ్య అతిథుల చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో పేద,ధనిక అనే బేదం లేకుండా అందరూ ఉపవాసదీక్షలు చేస్తారన్నారు.రంజాన్ మాసంలో ఎవరైనా ధన ధర్మాలు చేయాలంటే పూర్వజన్మ సుకృతమే అని పేర్కొన్నారు. రంజాన్ తోఫా దత్త బాబుల్లా మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి ఎన్నో ఇబ్బందులు పడ్డానని అన్నారు.చిన్న తనంనుంచే కష్టాలు కళ్ళతో చూసి ,కష్టాలను జయించాలని అంచలంచెలుగా వివిధ వ్యాపారాలు చేసి సంఘంలో నిలదొక్కుకున్నాం అన్నారు.నాకు తోచిన సహాయం చేయాలని తలంపుతో గత కొన్నేళ్లుగా పేద వారికి రంజాన్ తోఫా అందిస్తున్నామని అన్నారు.రంజాన్ మాసంలో దాన,ధర్మాలు శక్తికి మేర చేయాలని పెద్దలు చెప్పేవారన్నారు.పండుగ రోజు ఆర్థిక సమస్యలు లేకుండా ఉండేందుకు తన శక్తి మేర కొందరికి నిత్యావసర వస్తువులు ఇవ్వడం ఆనవాయితీగా పెట్టుకున్నాను అన్నారు.పండుగ పూట పేదల కళ్లలో ఆనందం ,మా కుటుంబానికి వారి చల్లని ఆశీస్సులు లభిస్తాయని పేర్కొన్నారు.సమాజంలో డబ్బు ఎంత ఉన్న దానం చేయడంలో తృప్తి మరొక్కటి లేదన్నారు.పట్టణంలో రంజాన్ మాసంలో పలు ప్రాంతాల్లో పలువురు పేదలకు రంజాన్ తోఫా ఇచ్చి ఆదుకుంటున్న ప్రతి ఒక్కరికి పేరు,పేరు న ధన్యవాదాలు తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో పదవతరగతి పరీక్షలు

**విద్యార్థులు ఎటువంటి వత్తిళ్లకు లోనవ్వకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయండి - జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు, నంది పత్రిక....**జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.సోమవారం ఉదయం స్థానిక ఏ క్యాంప్ లోని ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల తీరును కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన వసతులు మరియు పరీక్షల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. వేసవి దృష్ట్యా విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, గదుల్లో వెలుతురు, ఫ్యాన్లు సరిగ్గా ఉండేలా చూడాలని విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. ఇన్విజిలేటర్లు తమ విధులను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని, అనధికార వ్యక్తులు పరీక్షా కేంద్రాల పరిసరాల్లోకి రాకుండా చూడాలని కలెక్టర్ బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందిని ఆదేశించారు. 160 పరీక్ష కేంద్రాలలో ప్రశాంత వాతావరణలో పరీక్షలు జరిగేలా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ ను ఆదేశించారు.కర్నూలులోని శ్రీ చైతన్య పాఠశాల పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ అన్వర్ బాషా మృతి చెందడం పట్ల కలెక్టర్ తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కలెక్టర్ భగవంతుడిని ప్రార్థించారు..



# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 16 :** అన్నదాతల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం పని చేస్తూ ఉందని బండి ఆత్మకూరు మండలం తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కొండమాల చలమయ్య పేర్కొన్నారు. సోమవారం బి కోడూరు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటా తిరిగి రైతులకు కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికీ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేస్తూ ఉందని చలమయ్య పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ల ద్వారా రైతులకు మూడు విడుతలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాయం అందించడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చలమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు మల్లేష్ యాదవ్ ప్రతాప్ తో పాటు వ్యవసాయ సచివాలయ అధికారులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బండి ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభమైంది. మండల వ్యవసాయ అధికారులు సిబ్బంది తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి లతోపాటు తెలుగుదేశం పార్టీకి చెందిన గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొని రైతులకు కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు.

# రైతన్న మీకోసం.

**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు బోయలకుంట్ల గ్రామంలో జరిగిన కార్యక్రమానికి మండల టిడిపి కన్వీనర్ మరియు రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన అన్నదాత సుఖీభవ మూడవ విడత, పిఎం కిసాన్ గురించి ఫార్మర్ యాప్ మరియు రబీ సీజన్ లో వేసిన పంటలకు ఈ కేవైసీ చేయించుకోవాలని అలాగే వచ్చే ఖరీఫ్ కు ఏ విత్తనాలు వేసుకుంటే అధిక దిగుబడులు వచ్చే విధంగా అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ఐదు సూత్రాలనునీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ ,ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుండి పూర్తి మద్దతి రైతుల ఇంటి వద్దకే వెళ్లి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్,వ్యవసాయ విస్తరణాధికారి నాగార్జున రావు,రైతు సేవా కేంద్ర సిబ్బంది,పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.



## వగరూర్ లో రైతన్న మీ కోసం కార్యక్రమం



మంత్రాలయం , న్యూస్ :- మంత్రాలయం మండల పరిధిలోని వగరూర్ గ్రామంలో వ్యవసాయ అధికారి జీరాగణేష్ అధ్వర్యంలో సోమవారం రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా మూడు క్లస్టర్ మాదిరిగా 90మంది రైతు కుటుంబాలను సర్వే చేయడం జరిగిందన్నారు. సర్వే నందు రైతులకు సుస్థిర వ్యవసాయం గురించి అన్ని శాఖల అధికారులు మాట్లాడారు. ఈ నెల 16నుంచి 23 తేది వరకు రైతన్న మీ కోసం కార్యక్రమం ఉంటుందని , సంబందిత అధికారులు పాల్గొని సూచించారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందేశంతో కూడిన ప్రతీకను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు తిరుమల రెడ్డి గ్రామ సర్పంచ్ లింగరెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు , అధికారులు పాల్గొన్నారు.

## ఆస్కార్ వేదికపై మెరిసిన ప్రియాంక చోప్రా

ప్రపంచ సినీ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే 98వ అకాడమీ అవార్డుల (ఆస్కార్) ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా మరోసారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. హాలీవుడ్ నటుడు జేవియర్ బార్డెమ్‌తో కలిసి ఆమె 'బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్' అవార్డును ప్రదానం చేసేందుకు వేదికపైకి వచ్చారు. ఈ సందర్భంగా నటుడు జేవియర్ బార్డెమ్ మైక్‌లో "ఫ్రీ పాలస్తీనా" అని గట్టిగా నినదించడం చర్చనీయాంశమైంది. అనంతరం వీరిద్దరూ కలిసి నార్వే చిత్రం 'సెంటిమెంటల్ వ్యాల్యూ'కు అవార్డును అందించారు. జోకిమ్ ట్రియర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, ఒక తండ్రికి, ఇద్దరు కుమార్తెల మధ్య ఉన్న సంక్లిష్ట సంబంధాల నేపథ్యంలో తెరకెక్కింది. ఈ వేడుక కోసం ప్రియాంక చోప్రా డియోర్ సంస్థ ప్రత్యేకంగా డిజైన్ చేసిన తెల్ల గౌనులో మెరిశారు. పాత హాలీవుడ్ శైలిని ప్రతిబింబించేలా ఉన్న ఈ డ్రెస్‌లో ఆమె ఎంతో అందంగా కనిపించారు. వజ్రాలు, పచ్చలతో కూడిన నెక్లెస్, చెవిపోగులు ధరించారు. ప్రియాంక తన భర్త, పాప్ సింగర్ నిక్ జోనాస్‌తో కలిసి ఈ వేడుకకు హాజరయ్యారు. నిక్ క్లాసిక్ బ్లాక్ టక్సేడోలో కనిపించారు.

## పంచ సూత్రాలతోనే రైతుల అభివృద్ధి



బండిఆత్మకూరు నంది పత్రిక మార్చి 16: పంచ సూత్రాలతోనే రైతుల అభివృద్ధి సాధ్యమవుతుందని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తహసిల్దార్ పద్మావతమ్మలు పేర్కొన్నారు. సోమవారం బండి ఆత్మకూరు మండలంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఇంటింటా చేపట్టిన సర్వే ప్రక్రియను వారితోపాటు ఎంపీడీవో గాయత్రి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది ప్రతిరోజూ 9 రైతు కుటుంబాలను కలిసి అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం నిర్దేశించిన ఐదు సూత్రాలు నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటలు వ్యవసాయ సాంకేతికత ఆహార శుద్ధి మరియు ప్రభుత్వ మద్దతు గురించి రైతులకు వివరించారు. ఎంపీఎంఎస్ యాప్ నందు జియో ఫ్రెండ్షిప్ ద్వారా పకడ్బందీగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు 2026 కు వ్యవసాయ కార్యచరణ ప్రణాళిక తయారీకి రైతులు తమ అభిప్రాయాలను తెలపాలని సూచించారు. మండలంలో 13 రైతు సేవ కేంద్రంలో 7980 రైతు కుటుంబాలు ఉండగా ప్రతిరోజు ఒక్కొక్క గ్రామంలో 9 కుటుంబాల ఇంటింట సర్వే పూర్తి చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు వెటర్నరీ డాక్టర్ అనూష, వ్యవసాయ విస్తరణ సిబ్బంది సింధు విఆర్ఓ నాగార్జున గ్రామ టిడిపి నాయకులు బైరెడ్డి లక్ష్మిరెడ్డి జాకీర్ ఖాన్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మూడో విడత పంపిణీ అనంతరం అర్హులైన రైతులందరికీ 6000 డిపిటి ద్వారా ఆధార్ లింకు నా బ్యాంకు ఖాతాలో జమ అయిందని ఏవో పవన్ కుమార్ పేర్కొన్నారు. అర్హత ఉండి లబ్ధి పొందని రైతులు వెంటనే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తో పాటు మీ సేవలో ఆధార్ ఏకేవైసీ మరియు బ్యాంకు ఖాతాకు ఆధార్ ఎన్పీసీఐ లింకేజీ చేయించుకోవాలని రైతులకు ఏవో విజ్ఞప్తి చేశారు.



# అమరజీవి త్యాగం – యువతకు స్ఫూర్తి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, నంది పత్రిక....పొట్టి శ్రీరాములు జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గారు మార్చి 16, 1901న జన్మించారన్నారు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం అంతా మద్రాసులో జరిగిందన్నారు.ముంబైలో శానిటరీ ఇంజనీరింగ్ కోర్సు పూర్తి చేసిన తర్వాత, సుమారు నాలుగేళ్ల పాటు గ్రేట్ ఇండియన్ పెనిన్సులా రైల్వేలో ఉద్యోగం చేశారన్నారు. 1922లో తన బిడ్డ మరియు భార్య చనిపోయిన తర్వాత, ఆయన తన జీవితాన్ని సామాజిక సేవకు అంకితం చేశారన్నారు. గాంధీజీ బోధనలకు ప్రభావితులై సబర్మతి ఆశ్రమంలో చేరారన్నారు. ఉప్పు సత్యాగ్రహం మరియు క్విట్ ఇండియా ఉద్యమం వంటి స్వాతంత్ర్య పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారన్నారు. దళితుల హక్కులు మరియు దేవాలయ ప్రవేశం కోసం విశేషంగా కృషి చేశారన్నారు. ఖాదీ ప్రచారం మరియు పేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించారన్నారు. తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 1952లో చెన్నై లో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారన్నారు. 58 రోజుల సుదీర్ఘ పోరాటం తర్వాత, డిసెంబర్ 15, 1952న ఆయన అమరులయ్యారన్నారు. ప్రస్తుత యువత పొట్టి శ్రీరాములు త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. దేశం మనకేమి ఇచ్చింది అన్నదాని కంటే, మనం దేశానికి ఏమి చేయగలం అని ఆలోచించాలని, సోషల్ మీడియా వంటి వ్యాపకాలలో పడి జీవితాన్ని వృధా చేసుకోవద్దని కలెక్టర్ హితవు పలికారు.డిసిఎమ్ఎస్ చైర్మన్ నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని తెలుగు ప్రజలందరూ నేటికీ స్మరించుకుంటున్నారన్నారు. రాజధాని అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసి జాతికి అంకితం చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పొట్టి శ్రీరాములు ఆశయాలను భావితరాలకు తెలియజేయడమే ఈ విగ్రహావిష్కరణ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం అన్నారు.. ఆయన చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వానికి ఒక చిన్న విన్నపం చేయడం జరిగిందన్నారు.టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ మనమందరం కూడా పొట్టి శ్రీరాములు గారి గురించి చాలా విన్నాం అన్నారు. అదే విధంగా ఇది కేవలం ఈ రోజు జ్ఞాపకం చేసుకొని వెళ్ళిపోయేది కాదని, మన ప్రాణం ఉన్నంతవరకు ప్రతి ఒక్కరం కూడా, తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరు కూడా ఆయన నామస్మరణం చేయాల్సిందే అన్నారు. ఎందుకంటే అంతటి గొప్ప త్యాగాన్ని చేసి భాషా ప్రయుక్త రాష్ట్రాలు కావాలని చెప్పి ఆయన తన ప్రాణాన్నే అర్పించి రాష్ట్రం కోసం నిలబడిన వ్యక్తి కాబట్టి ప్రతి ఒక్కరం ఆయన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన భావితరాల పిల్లలకు స్వాతంత్ర్య సమరయోధులు ఎంతమంది ఉన్నారు, మన రాష్ట్రం కోసం, దేశం కోసం ఎంతమంది ప్రాణ త్యాగాలు చేశారు అనేది కూడా చెప్పాలన్నారు. మరి ముఖ్యంగా పొట్టి శ్రీరాములు గురించి ప్రతి ఒక్కరూ కూడా ఇంట్లో మొదలుకొని స్కూల్లో వరకు కూడా ఆయన గురించి ఏదో ఒక సందర్భంలో చెబుతూ ఉంటే పిల్లలకు కూడా తెలుస్తదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు గారిని గౌరవిస్తూ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషం అన్నారు. వాళ్ళ సేవల్ని ప్రజలు గుర్తుంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈరోజు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన విశిష్ట సేవల గురించి బొందిల్ల కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, బెస్తా కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, ఉప్పరి కార్పొరేషన్ డైరెక్టర్ రామగిడ్డయ్య, సదర కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.వి.ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పొట్టి శ్రీరాములు కమిటీ అధ్యక్షులు శేషగిరి శెట్టి లు కొనియాడారు. అనంతరం జిల్లాలో పొట్టి శ్రీరాములు కమిటీ తరపున అనేకమైన సేవా సామాజిక కార్యక్రమాలు చేపట్టిన ఆర్యవైశ్య సంఘం నాయకులు పొట్టి శ్రీరాములు కమిటీ అధ్యక్షులు శేషగిరి శెట్టి, డాక్టర్ రంగయ్య లలితా సంఘం జ్ఞానేశ్వర్ అమ్మ అవొపా రత్న ప్రసాద్, మారం నాగరాజు సుబ్బి స్వామి చీమకూరు రాజశేఖర్ గాయత్రి గోశాల రాజ్యలక్ష్మి పెరుమాళ్ళ దత్తయ్య ఎన్వి శ్రీనివాసులు రామచంద్రయ్య నందకిషోర్ లను జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి సన్మానం చేశారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, అమరావతిలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 58 అడుగుల విగ్రహ ఆవిష్కరించే కార్యక్రమమును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, ఆర్య వైశ్య సంఘ నాయకులు తిలకించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్,సెట్కూరు సిఈఓ వేణుగోపాల్, బి సి వెల్ఫేర్ అధికారి ప్రసూన, ఈ.డి జాకీర్ హుస్సేన్, సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక, ఆర్య వైశ్య సంఘ నాయకులు శేషగిరి శెట్టి, డాక్టర్ రంగయ్య జ్ఞానేశ్వర్ అమ్మ, ఇంజనీరింగ్ కాలేజ్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయం లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తా

### మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి



మంత్రాలయం , న్యూస్ : – మంత్రాలయం పట్టణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు కు తన వంత సహకారం అందిస్తాన్నాని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మంత్రాలయం లోని ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ముందుగా ఆయన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం తెలుగు తల్లికి, తెలుగు ప్రజల కోసం గొప్ప త్యాగం వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే పార్టీగా నిలిచిందని రాష్ట్ర గౌరవం కోసం త్యాగం చేసిన మహనీయులను ఎప్పటికీ గౌరవిస్తూనే ఉంటుందన్నారు. ఆయన చేసిన 58 రోజుల నిరాహార దీక్ష వ్యక్తిగత గుర్తింపు ,అధికారం కోసం కాదని , తెలుగు ప్రజల భాష, గుర్తింపు, ఆత్మగౌరవం కోసం చేసిన అత్యున్నత త్యాగం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ప్రతి ఇంటికి చేరేలా మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు మంత్రి నారా లోకేష్ బాబు అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహ ఆవిష్కరణను పురస్కరించుకుని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌ను ఎంపీడీఓ కార్యాలయంలో వీక్షించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, డీపీవో భాస్కర్ ,ఎంపీడీఓ నూర్జహన్ , సీఐ రామాంజులు ,నియోజకవర్గ స్వర్ణంధ్ర ప్రొఫెషనల్ ఆఫీసర్ రాజు ,అశోక్ రెడ్డి,ఎంపీటీసీ వెంకటేష్,టౌన్ అధ్యక్షులు వరదరాజులు,ఆర్యవైశ్య సేవాసంగం అధ్యక్షులు వెంకటేష్ శెట్టి,ప్రహ్లాదశెట్టి,దామోదర్ గుప్తా,రమేష్, సూర్యప్రకాష్, వజన్న శెట్టి,సాయిరాం,కృష్ణయ్య శెట్టి, మురారి నాగరాజు, నగేష్, అశ్వత్ నారాయణ శెట్టి,ఫణిరాజు,మల్లి, రఘు,పవన్,డీసీసీ తిమ్మప్ప,రఘు, వెంకటేష్,సచివాలయం సిబ్బంది,పొదుపు సంఘంలా సిబ్బంది,టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అర్జీదారులు సంతృప్తి చెందేలా ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



కర్నూలు, నంది పత్రిక.....జిల్లాలో ప్రజల నుండి అందుతున్న అర్జీలను అధికారులు సత్వరంగా పరిశీలించి, అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా ప్రజల వినతులను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పీజీఆర్ఎస్‌లో నమోదైన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజలు సంతృప్తి చెందేలా నాణ్యతతో కూడిన పరిష్కారం అందించాలన్నారు. అధికారులు తమ లాగిన్‌లలోకి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పెండింగ్‌లో ఉంచకుండా వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ఏ ఒక్క అర్జీ కూడా నిర్దేశించిన గడువు (గాూా) ను మించకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పరిష్కరించిన అర్జీలు తిరిగి రీ-ఓపెన్ అయ్యే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే "ఎట్ టు వ్యూ"లో అర్జీలు పెండింగ్‌లో ఉండకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియంవద, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ...

కర్నూలు నంది పత్రిక.... అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని సోమవారం కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా,కృష్ణమోహన్ లు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన త్యాగం, పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ ...భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు, ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తన ప్రాణాలను అర్పించి చరిత్రలో అమరజీవిగా నిలిచిన మహనీయుడు పొట్టి శ్రీరాములు ని కొనియాడారు. ఆయన త్యాగం, పట్టుదల వల్లే ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిందని, దేశ చరిత్రలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. సమాజ సేవలో నిబద్ధతతో పనిచేయడానికి ఆయన జీవితం ప్రేరణనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జావేద్, ఆర్ ఎస్సైలు, ఎ ఆర్ , డిసిఆర్ బి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



## పేడ రంగు నుండి ప్రజల ప్రాణాలను కాపాడండి..

### ప్రజల ప్రాణానికి ముప్పుగా మారిన "సౌభాగ్య శ్రీ" పేడ రంగును తక్షణమే బ్యాన్ చేయాలి

### భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) డిమాండ్




బేతంచెర్ల మార్చి 16 (నందిపత్రిక ). ఆంధ్ర రాష్ట్రంలో ప్రజల ప్రాణానికి ప్రాణాంతకంగా మారిన సౌభాగ్య శ్రీ ఇన్‌స్టాంట్ పేడరంగుని తక్షణమే బ్యాన్ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ కార్యాలయంలో మండల సహాయ కార్యదర్శి తాలూకా తిరుమలేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పేడ రంగు ద్వారా వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని, ఇది కేవలం ఐదు రూపాయలు మాత్రమే కావడం ద్వారా, చిన్నచిన్న షాపుల్లో సైతం అందరికీ అందుబాటులో ఉండడం చేత కుటుంబ కారణాల చేత, సహజంగా మానసిక వేదనకు గురైన తరుణంలో క్షణికావేశంలో ఆత్మహత్య పాల్పడేందుకు కారణం అవుతుంది, పేడ రంగు ద్వారా ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలలో చిన్న పిల్లలు భరోసా లేక రోడ్డున పడేటువంటి పరిస్థితి ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటికి ప్రభుత్వం ఏ రకంగా అనుమతులు ఇచ్చిందో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికార యంత్రాంగం స్పందించి, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ప్రాణానికి ముప్పుగా వాటిల్లిన సౌభాగ్య శ్రీ ఇన్స్టంట్ పేడ రంగు ను తక్షణమే బ్యాన్ చేయాలని, వీటిని అమ్మే షాపులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉదయ్, మధు, ఖదీర్, బాలు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## లాన్‌మస్క్ సంస్థ ఎక్స్‌ఏఐలో చేరిన అమన్ గొట్టుముక్కల

భారత సంతతికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, స్టార్టప్ వ్యవస్థాపకుడు అమన్ గొట్టుముక్కల టెస్లా కంపెనీ అధినేత ఎలాన్ మస్క్‌తో కలిసి పనిచేయనున్నారు. సాఫ్ట్‌వేర్ అభివృద్ధిని ఆటోమేట్ చేయడానికి రూపొందించిన ఆధునాతన ఏఐ (కృత్రిమ మేధ) వ్యవస్థలపై పనిచేయడానికి ఎలాన్ మస్క్‌కు చెందిన ఏఐ సంస్థ 'ఎక్స్ఏఐ'లో చేరారు. అమన్ ఇటీవల తన బృందంతో కలిసి ఫైర్‌బెండర్ అనే ఏఐ కోడింగ్ అసిస్టెంట్‌ను ప్రారంభించారు. ప్రోగ్రామర్లు కోడ్‌ను మరింత సమర్థవంతంగా రాయడానికి ఇది సహాయపడుతుంది.

## స్టాలిన్ పాలనలో మహిళలకు భద్రత లేదు: నటి గౌతమి

తమిళనాడులో అధికార డీఎంకే ప్రభుత్వంపై నటి, అన్నాడీఎంకే నేత గౌతమి తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నాయకత్వంలో రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని, వారు అభద్రతాభావంతో ఉన్నారని ఆమె ఆరోపించారు. కోయంబత్తూరులో అన్నాడీఎంకే నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.జయలలిత హయాంలో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారని గౌతమి గుర్తుచేశారు. ఆమె తన చివరి శ్వాస వరకు మహిళల సాధికారతకు కట్టుబడి ఉన్నారని, వారి కోసం ఎన్నో పథకాలు అమలు చేశారని తెలిపారు. కానీ, ప్రస్తుత డీఎంకే ప్రభుత్వం మాత్రం మహిళలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తోందని విమర్శించారు. మహిళలకు భద్రత, గౌరవం కల్పించడంలో స్టాలిన్ సర్కార్ విఫలమైందని ఆమె దుయ్యబట్టారు. విలాతికులం అత్యాచారం, హత్య ఘటనపై డీఎంకే ఎంపీ కనిమొళి స్పందించిన తీరును కూడా గౌతమి తప్పుబట్టారు. పోస్టుమార్టం నివేదిక వచ్చాకే మాట్లాడతానని చెప్పడం బాధితురాలి కుటుంబం పట్ల సున్నితత్వం లేకుండా వ్యవహరించడమేనని అన్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇది భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ఇన్నోవెక్సిస్ కార్యక్రమం







నంద్యాల ప్రతినిధి. మార్చి 16 . (నంది పత్రిక ):శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (ఆటోనమస్), నంద్యాల లో ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ మరియు ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ ఆధ్వర్యంలో, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించే లక్ష్యంతో ఇన్నోవెక్సిస్ 2026" ఇన్నోవేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఐఈఈఈ బ్రాంచ్ కౌన్సిలర్ డా. ఎం. వై. వీరేష్, కంప్యూటర్ సైన్స్ & ఇంజినీరింగ్ విభాగాధిపతి మరియు ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ అడ్వైజర్ డా. ఎస్.ఎం.డి. ఫరూక్ పాల్గొని ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తాయని, వారు తమ ఐడియాలను సమాజానికి ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలు మరియు నూతన సాంకేతిక పరిష్కారాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో ప్రదర్శించారు. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ వినూత్న ఆలోచనలను వివరించారు. కార్యక్రమానికి జడ్జీలుగా వేమూరి లక్ష్మీ చైతన్య మరియు పి. లావణ్య హాజరై విద్యార్థుల ప్రజెంటేషన్లను పరిశీలించి విలువైన సూచనలు చేశారు. వాటి వినూత్నత, సమాజానికి ఉపయోగపడే విధానం మరియు అమలు చేసే అవకాశాల ఆధారంగా ఉత్తమ ఐడియాలను ఎంపిక చేసి విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. అలాగే విద్యార్థులు కొత్త ఆలోచనలు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సమాజ సమస్యలకు పరిష్కారాలను కనుగొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులలో ఉత్తమ ఆలోచనలు ప్రదర్శించిన వారికి ప్రథమ మరియు ద్వితీయ బహుమతులతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం విజేతలకు, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహక బృందానికి మరియు పాల్గొన్న అందరూ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలు మరియు సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ఐఈఈఈ స్టూడెంట్ కోఆర్డినేటర్లు అనుదీప్, రవి శంకర్, షేక్ ఆసియా మరియు స్నేహిత తదితరులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రశాంతముగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

### కేంద్రాల వద్ద ప్రతిష్ట పోలీసు బందోబస్తు



జూపాడుబంగ్లా మార్చి 16 (నంది పత్రిక ) పదవ తరగతి పరీక్షలు ప్రశాంతముగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం 9:30 గంటలకు పరీక్షలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు కావడంతో విద్యార్థులు తల్లిదండ్రులు సోదరీ సోదరీమణులతో పరీక్ష కేంద్రానికి హాజరయ్యారు. గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. పోలీసులు విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి లోనికి పంపించారు. సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేశారు. హాల్ టికెట్ నెంబర్లను బోర్డుపై వెత్తుకునేందుకు ఎగబడ్డారు. గవర్నమెంట్ పాఠశాలలోపదవ తరగతి పరీక్షలకు 197 విద్యార్థులు హాజరయ్యారు. గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రంలో 255 విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో 144 సెక్షన్ విధించారు.



# నంద్యాల హిందూ స్మశాన వాటిక స్వర్గధామం వెబ్ సైట్ ఆవిష్కరణ.

**వెబ్ సైట్ ప్రారంభించిన వెదుర్ల రామ చంద్ర రావు, డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ.**

**స్వర్గధామం అభివృద్ధిలో నవనిర్మాణ సమితి సేవలు ప్రశంసనీయం: వెదుర్ల రామ చంద్ర రావు.**

**స్వర్గధామం స్మశాన వాటిక అభివృద్ధికి అందరూ సహకరించాలి: డాక్టర్ రామకృష్ణారెడ్డి.**

**స్వర్గధామం స్మశాన వాటిక అందమైన బృందావనంలా తీర్చిదిద్దాము: డాక్టర్ మధుసూదనరావు.**




నంద్యాల ప్రతినిధి. మార్చి 16 . (నంది పత్రిక ):నంద్యాల నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన స్వర్గధామం హిందూ స్మశాన వాటికల వెబ్ సైట్ మధుమణి సమావేశ భవనంలో నవనిర్మాణ సమితి అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామ చంద్ర రావు, రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి ప్రారంభించారు. స్వర్గధామం వెబ్ సైట్ ను నంద్యాల నేషనల్ కంప్యూటర్స్ నిర్వాహకులు షణ్ముఖ శ్రీనివాస్, బోయిలకుంట్ల గ్రామ నివాసి సాయినాథ్ రెడ్డి సారథ్యంలో యువ సాంకేతిక ఇంజనీర్లు గౌసియా, లహరి, మణికుమార్ లు పూర్తి ఉచితంగా సేవా దృక్పథంతో రూపొందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన రావు మాట్లాడుతూ నంద్యాల ఆంజనేయ స్వామి దేవాలయం వెనుక ఉన్న స్మశాన వాటిక, పి.వి. నగర్ సమీపంలో ఉన్న స్మశాన వాటికలను పరిశుభ్రమైన, స్మశాన వాటికలుగా పట్టణ ప్రజల సహకారంతో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఇక్కడ అందుతున్న సేవలు గురించి ఎక్కడ ఉన్న వారైనా తెలుసుకోవడం కోసం,వీటి అభివృద్ధి కొరకు సహాయం చేయ దలుచుకున్న వారికి అనువుగా వెబ్ సైట్ రూపొందించడం జరిగిందన్నారు. అనాధ శవాలకు పూర్తి ఉచితంగా సేవలను అందించడం జరుగుతున్నదని చెప్పారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి,ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్ర రావు మాట్లాడుతూ మృతి చెందిన ప్రతి హిందువు కు గౌరవంగా అంత్యక్రియలను నిర్వహించుకునే విధంగా స్వర్గధామం నిర్వాహకుల సేవలు ప్రశంసనీయమన్నారు. మాట్లాడుతూ స్వర్గధామం చేస్తున్న సేవలు వివిధ సోషల్ మీడియాల ద్వారా ప్రతి ఒక్కరికి తెలియవలసిన అవసరం ఉందన్నారు.స్వర్గధామం స్మశాన వాటిక అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి. రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల స్వర్గధామం పట్టణంలోనే కాకుండా పరిసర గ్రామాలకు కూడా సేవలు అందించడం అభినందనీయమన్నారు. నవనిర్మాణ సమితి వ్యవస్థాపకులు శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ మృతదేహాలను భద్రపరచడానికి శీతలీకరణ కేంద్రాన్ని భవిష్యత్తు లో ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నవనిర్మాణ సమితి వ్యవస్థాపకులు శివకుమార్ రెడ్డి, పట్టణ ప్రముఖులు గెలివి రామకృష్ణ, శేషు బాబు, కశెట్టి కృష్ణమూర్తి, ప్రముఖ న్యాయవాది రావినూతల దుర్గాప్రసాద్, పరమేశ్వర రాజశేఖర్, దేవరశెట్టి శ్రీనివాసులు, ద్వారకా వసంత్, దాతలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# చెన్నం పల్లెలో రైతన్న మీకోసం పాల్గొన్న మార్కెట్ యార్డ్ చైర్మన్



అవుకు మార్చి 16నందిపత్రిక ప్రభుత్వ ఆదేశాలతో రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజు చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నట్టు మండల వ్యవసాయ అధికారి కలిమున్నిసా తెలియజేశారు. సోమవారం శివవరం చెన్నంపల్లె గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఏవో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం క్రింద మండలం లో 8873 రైతులకు 3.55 కోట్ల రూపాయలు,పిఎం కిసాన్ పథకం క్రింద 7713 రైతులకు 1.54 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ అయినట్లు తెలియజేశారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు వంటివి అని తెలియజేశారు. ఇందులో భాగంగా చెన్నంపల్లె,శివవరం గ్రామం లో బనగానపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు..90% సబ్సిడీపై బిందు సేద్యం, ఉద్యాన రైతులకు ఉజ్వల భవిత, ప్రకృతి వ్యవసాయం, పంటల సాగులో ఏఐ డిజిటల్ సేవలు శాటిలైట్ డిప్ టెక్ సహాయం మొదలగు వాటి గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామా ల గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు, పశు వైద్య సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళా ప్రారంభం



నంద్యాల బ్యూరో, మార్చి 16(నంది పత్రిక):– నాబార్డ్ ఆర్థిక సహాయంతో అవార్డు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళాను నంద్యాల పట్టణంలోని జె.కే ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ నంద్యాల జిల్లా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కార్తీక్, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ నరసింహారావు తదితరులు పాల్గొని మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు తమ ఉత్పత్తులను తయారు చేయడమే కాకుండా మార్కెటింగ్ అవకాశాలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. ఉత్పత్తుల బ్రాండింగ్, ప్యాకేజింగ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే మంచి ఆదాయం సాధించవచ్చని తెలిపారు. నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కార్తీక్ మాట్లాడుతూ ఇలాంటి మేళాల ద్వారా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో తయారయ్యే ఉత్పత్తులను తెలుసుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. మహిళలు ఒకరితో ఒకరు అనుభవాలు పంచుకోవడం ద్వారా కొత్త విషయాలు నేర్చుకుని తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ నరసింహారావు మాట్లాడుతూ వినియోగదారుడు మరియు ఉత్పత్తిదారుడు మధ్య నేరుగా అనుసంధానం కల్పించాలనే ఉద్దేశంతో ఈ మేళాను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉత్పత్తిదారులచే నేరుగా అమ్మకాలు నిర్వహిస్తున్నందున నంద్యాల పట్టణం మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేళాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన మహిళలు పాల్గొనగా, తెలంగాణ రాష్ట్రానికి చెందిన కొన్ని స్వయం సహాయక సంఘాలు కూడా తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. మేళాలో మంగళగిరి చీరలు, చీరాల చేనేత వస్త్రాలు, పొందూరు ఖద్దరు, వన్‌గ్రామ్ గోల్డ్ ఆభరణాలు, జూట్ బ్యాగులు, ఆర్గానిక్ ఉత్పత్తులు, పోచంపల్లి చీరలు, వెంకటగిరి చీరలు, ధర్మవరం చీరలు, చెక్కతో తయారు చేసిన బొమ్మలు తదితర ఉత్పత్తులను ప్రదర్శనకు మరియు అమ్మకానికి ఉంచారు. నంద్యాల ప్రాంత ప్రజలు ఈ మేళాను సందర్శించి స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రోత్సాహం అందించడంతో పాటు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



# జిల్లాలో ఎల్పిజీ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు

### ప్రజలు అపోహలు నమ్మకుండా అవసరానికి అనుగుణంగా మాత్రమే బుకింగ్ చేసుకోవాలి - జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్



నంద్యాల బ్యూరో, మార్చి 16(నంది పత్రిక):– జిల్లాలో వంట గ్యాస్ ఎల్ పి జి సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని, ప్రజలు అపోహలకు లోనవకుండా అవసరానికి అనుగుణంగా మాత్రమే సిలిండర్లు బుక్ చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదు స్వీకరణలో భాగంగా గ్యాస్ సిలిండర్ల సరఫరా, పర్యవేక్షణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ప్రతిరోజూ సగటున సుమారు 10,000 గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయన్నారు. సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని అధికారులు తెలిపారు. అయితే గత 34 రోజులుగా గ్యాస్ బుకింగ్స్ సంఖ్య అసాధారణంగా పెరిగి రోజుకు సుమారు 46,000కు చేరుకుందని, కొంతమంది వినియోగదారులు ఖాళీ సిలిండర్లు లేకపోయినా ముందస్తుగా బుకింగ్స్ చేస్తున్నట్లు గుర్తించినట్టు చెప్పారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జేసీ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 35 గ్యాస్ ఏజెన్సీల కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు మండల రెవెన్యూ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల స్థాయి అధికారులను ప్రత్యేకంగా నియమించామన్నారు. ఈ అధికారులు ప్రతి ఆరు గంటలకు ఒకసారి గ్యాస్ స్టాక్, బుకింగ్స్ మరియు డెలివరీ వివరాలను సమీక్షించి నివేదికలు సమర్పించాలని ఆదేశించామన్నారు. గ్యాస్ సిలిండర్ల మళ్లింపు లేదా బ్లాక్ మార్కెటింగ్ వంటి అక్రమాలను అరికట్టేందుకు ఆర్‌డీవోలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

**సంక్షేమ సంస్థలకు ప్రాధాన్యత** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, సంక్షేమ వసతిగృహాలు మరియు ప్రభుత్వ ఆసుపత్రులు (జీజీహెచ్ వంటి) సంస్థల్లో గ్యాస్ కొరత లేకుండా అవసరమైన సిలిండర్ల సరఫరాను ప్రాధాన్యతతో అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

**ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు** గ్యాస్ సరఫరా సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కాల్ సెంటర్‌లో వెల్ఫేర్, హెల్త్ మరియు ఎడ్యుకేషన్ విభాగాల ప్రతినిధులు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తారన్నారు.

# ప్రభుత్వ పథకాలు పట్టణ పొదుపు సంఘాలతో అవగాహనా సమావేశం.

### హాజరవుతున్న డోన్ ఎంఎల్ఏ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి.



బేతంచెర్ల మార్చి 16 ( నందిపత్రిక ). బేతంచెర్ల పట్టణం నందలి ప్రభుత్వ ఆర్ & బి గెస్ట్ హౌస్ నందు డోన్ నియోజక వర్గం శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరవుతున్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రభుత్వ పథకాలు బేతంచెర్ల పట్టణ పొదుపు మహిళా సంఘాల పైన అవగాహన మరియు పొదుపు సమస్యల గురించి సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశానికి బేతంచెర్ల పట్టణ పొదుపు సంఘాల మహిళలతో పాటు బుగ్గానిపల్లె పొదుపు మహిళా సంఘాల సభ్యులు రావలసినదిగా మరియు పొదుపు సమస్యలను పరిష్కరించు కోవాలని బేతంచెర్ల నగర పంచాయితి కమీషనర్ హరిప్రసాద్ సోమవారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ ఆర్పీలు పట్టణ సమైఖ్య / స్లం సమైక్య ఓబీలు పొదుపు లీడర్లు హాజరు కావలయునని తెలిపారు. పొదుపు మరియు లోన్లకు సంబందించిన సమస్యలను అర్జీల రూపంలో ఎంఎల్ఏ దృష్టికి తీసుకు వచ్చి, వారి వారి సమస్యలను పరిష్కరించుకొన వలయునని తెలిపారు. ఈ సమావేశంనకు నంద్యాల జిల్లా మెప్మా వారు హాజరవుతున్నారు. కనుక పైన తెలిపిన వారందరూ ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని కమీషనర్ కోరారు.

# అసెంబ్లీ నియెజకవర్గ పరిశీలకుల సమావేశం



బనగానపల్లె మార్చి 16నందిపత్రిక తాడేపల్లి లోని వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయం నందు పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన సోమవారం అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుల ముఖ్య సమావేశం జరిగింది సమావేశం లో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు , వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణా రెడ్డి తనయుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి



### పీజీఆర్ఎస్ ద్వారా 240 దరఖాస్తుల స్వీకరణ
### రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 138 దరఖాస్తుల స్వీకరణ
### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో, మార్చి 16(నంది పత్రిక):- ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పట్ల అధికారులు అలసత్వం ప్రదర్శించకుండా, వాటిని నిర్ణీత సమయంలో వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, డిఆర్ఓ రామునాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదులను అధికారులు బాధ్యతగా తీసుకొని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో పరిష్కరించాల్సిన 2,797 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాగే రీ-ఓపెన్ అయిన 293 దరఖాస్తులను వేగవంతంగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అదేవిధంగా ఆడిట్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చే వినతులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి, వాటిని ముందుగానే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 138 అర్జీల స్వీకరణ** భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 138 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి - 7, అడంగల్ సవరణలకు సంబంధించినవి - 24, చుక్కల భూముల క్రమబద్ధీకరణకు సంబంధించినవి - 22, 22-ఎ భూములకు సంబంధించినవి - 8, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి - 24, రెవెన్యూ కోర్టు విచారణలు / ఆర్ఓఆర్ అంశాలకు సంబంధించినవి 34, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి - 34, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి - 7 వచ్చాయని కలెక్టర్ వివరించారు.

**పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1) సంజామల మండలం రామభద్రపల్లె గ్రామానికి చెందిన మహేశ్వరమ్మ తన తండ్రికి ఎనిమిది మంది సంతానం ఉన్నప్పటికీ, ముగ్గురు సంతానం అనుమతి లేకుండా నకిలీ సంతకాలతో కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం పొందుతూ ఆస్తి భాగాల పంపిణీకి ప్రయత్నిస్తున్నారని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే భాగాల పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని బనగానపల్లె ఆర్డీఓను ఆదేశించారు. అలాగే కుటుంబ సభ్యుల



ధృవీకరణ పత్రంపై సమగ్ర విచారణ చేపట్టాలని సంజామల తహశీల్దార్‌ను ఆదేశించారు. 2) పగిడ్యాల మండలానికి చెందిన జి. సువర్ణ తాను వైకల్యంతో బాధపడుతున్నానని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద వికలాంగ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. 3) బేతంచెర్ల మండలం బుగ్గనపల్లె గ్రామానికి చెందిన పుల్లన్న తన తండ్రి పేరు మీద ఉన్న పొలంలోకి మనవడు ప్రవేశించనీయకుండా అడ్డుకుంటున్నారని, అలాగే ఆ భూమిని డిస్ప్యూట్ రిజిస్టర్‌లో నమోదు చేయడం వల్ల భూ లావాదేవీలు జరగడం లేదని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేశారు. దీనిపై చర్యలు తీసుకోవాలని బేతంచెర్ల తహశీల్దార్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



## ఎండల తీవ్రతలతో ఆస్తి , ప్రాణ నష్టం జరగరాదు

### జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ



కర్నూలు, నంది పత్రిక.....జిల్లాలో కొనసాగుతున్న ఎండల తీవ్రత వలన ఆస్తి , ప్రాణ నష్టాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో అధికారులను కోరిన జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ. సోమవారం సాయంకాలం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఎండల తీవ్రతను ఎదుర్కొనడానికి తీసుకోవలసిన చర్యలపై జిల్లా సమన్వయ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులు తీసుకొనవలసిన పలు సూచనలు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ జారీ చేశారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ... జిల్లాలో ఎండల తీవ్రత వలన ఆస్తి మరియు నష్టాలు ప్రాణ నష్టాలు జరగకుండా జిల్లా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

**జారీ చేసిన ముఖ్యమైన సూచనలు:-**మున్సిపాలిటీల ట్రాఫిక్ జంక్షన్ నందు నీడ సౌకర్యం కల్పించాలి. అన్ని ముఖ్యమైన బస్టాండ్లు, బస్సు షెల్టర్ లలో త్రాగునీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి.పాఠశాలలలో, కాలేజీలలో పరిశుభ్రమైన త్రాగునీరు మరియు విద్యార్థులకు ఎండ తగలకుండా చర్యలు తీసుకోవాలి.డి డబ్ల్యూ ఎం ఏ , డి ఆర్ డి ఏ లకు పనిచేసే వారికి, వ్యవసాయ పనులు చేసే వారికి , పారిశ్రామికులు పనిచేసే ప్రదేశాలు , ఫ్యాక్టరీలలో పరిశుభ్రమైన త్రాగునీరు ,మజ్జిగ , నీడ సౌకర్యం ఉండేలాగా అధికారులు చర్యలు తీసుకోవాలి.గ్రామ వార్డు సెక్రటరీల ద్వారా , స్వయం సహాయక బృందాల ద్వారా , స్వచ్ఛంద సంస్థల ద్వారా అవసరమైన ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయించాలని,దేవస్థానాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు , మజ్జిగ, నీటి మరియు నీడ వసతులు కల్పించాలని,మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు ఎండలో పని చేసేది లేకుండా చూడాలని ,జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాలు అన్నివేళలా ప్రమాదాలు నివారించడానికి తయారుగా ఉండాలని అగ్నిమాపక యంత్రాలు , సిబ్బందిని , నీటిని అందుబాటులో ఉంచుకోవాలని ,గ్రామాలలో గడ్డివాముల దగ్గర మంటలను ఆర్పే నిమిత్తం నీటి సౌకర్యం కలిగి ఉండాలని ,పొలాలలో ఉన్న బావులు , చెరువులు , మైనింగ్ తర్వాత ఏర్పడ్డ నీటి కుంటల దగ్గర పిల్లలు స్నానాలు చేయకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదం ఉన్నది అన్న హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని , అడవులలో మంటలు ఏర్పడకుండా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పరిసర ప్రాంత ప్రజలను అన్ని విధాల అవగాహన కల్పించాలని కోరారు.వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ముఖ్యమైన ప్రదేశాలలో వడదెబ్బ తగిలిన వ్యక్తికి వెంటనే చికిత్స అందించే విధంగా చర్యలు చేపట్టడంతో పాటు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.అధికారులు డైలీ స్టేటస్ రిపోర్టును సాయంకాలం 3 గంటల్లోగా కలెక్టర్ కార్యాలయానికి నివేదించాలని డిఆర్ఓ కోరారు.ఈ సమావేశానికి జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ మనోహర్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారి సురేష్ కుమార్ ,డి ఎం హెచ్ ఓ భాస్కర్, డి సి హెచ్ ఎస్ జఫ్రుల్లా,ఆర్ టి సి ఆర్ ఎం శ్రీనివాసులు,జె డి అగ్రికల్చర్ వరలక్ష్మి,కర్నూలు మున్సిపల్ అడిషనల్ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎండోమెంట్ ఏసి సుధాకర్ రెడ్డి, డ్వామా పిడి మాధవి లత, జిల్లా ఫైర్ ఆఫీసర్.భరత్ కుమార్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ రెడ్డి, డిఆర్డిఏ ఐసిడిఎస్ సూపరింటెంట్, ఫారెస్ట్ అధికారులు, సహాయ పంచాయతీ అధికారి మొదలగు అధికారులు పాల్గొన్నారు. జిల్లాలోని తహసీల్దారులు , మండల అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి వేడుకలు



### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

నంద్యాల బ్యూరో, మార్చి 16(నంది పత్రిక):- అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి సందర్భంగా సోమవారం నంద్యాల పట్టణంలోని సంజీవ్ నగర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు గారు మహాత్మా గాంధీ ఆలోచనలకు ప్రేరణగా పనిచేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా సమాజంలో సమానత్వం నెలకొల్పాలనే సంకల్పంతో ఆయన జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన 58 రోజుల పాటు అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన విషయం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఆయన త్యాగం ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాములు గారి త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ అమరావతిలో ఆయన 58 రోజుల నిరాహార దీక్షకు ప్రతీకగా 58 అడుగుల పొట్టి శ్రీరాములు గారి విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. పొట్టి శ్రీరాములు గారి ఆశయాలు, త్యాగస్ఫూర్తి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచేలా జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

అనంతరం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో డిఆర్ఓ రాము నాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, మునిసిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## అధిక ఉష్ణోగ్రతలు, వేడిగాలుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి




నంద్యాల బ్యూరో, మార్చి 16(నంది పత్రిక):- వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు, వేడిగాలుల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం, వడదెబ్బ నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, డిఆర్ఓ రాము నాయక్, డిఎంహెచ్ఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు వేడిగాలుల ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందన్నారు. వడదెబ్బ నుంచి రక్షణ కోసం ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నీరు, పళ్లరసాలు, కొబ్బరి నీరు, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. లేత రంగుల, తేలికపాటి కాటన్ దుస్తులు ధరించడం మంచిదని, రోజుకు కనీసం 15 గ్లాసుల నీరు తాగాలని సూచించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు రోజుకు రెండు సార్లు స్నానం చేయడాం మంచిదన్నారు. అత్యవసరం ఉంటేనే ఎండవేళ బయటకు వెళ్లాలని, వెళ్లాల్సి వచ్చినప్పుడు గొడుగు లేదా టోపీ వంటివి ఉపయోగించాలని సూచించారు. ఇంటిలో గాలి ప్రసరణ ఉండేలా కిటికీలు తెరిచి ఉంచి ఫ్యాన్ ఉపయోగించడం ద్వారా చల్లదనాన్ని పొందవచ్చన్నారు.

**వేసవిలో చేయకూడనివి** తీవ్ర ఎండ సమయంలో అవసరం లేకుండా బయట తిరగకూడదని కలెక్టర్ సూచించారు. సూర్యకిరణాలు మరియు వేడిగాలులకు నేరుగా గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్లపై విక్రయించే చల్లని రంగు పానీయాలు లేదా కలుషిత ఆహారం తీసుకోవద్దని హెచ్చరించారు. వేసవిలో మాంసాహారం మితంగా తీసుకోవడంతో పాటు మద్యం సేవించరాదన్నారు. ఎండ వేళల్లో శరీరానికి అధిక శ్రమ కలిగించే పనులు చేయకూడదని సూచించారు. నలుపు లేదా మందమైన దుస్తులు ధరించడం కూడా నివారించాలని తెలిపారు.

**వడదెబ్బ లక్షణాలు** చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు రావడం, మగత లేదా గందరగోళం కలగడం, ఫిట్స్ రావడం లేదా అపస్మారక స్థితికి చేరే అవకాశం ఉండటం వడదెబ్బ లక్షణాలని తెలిపారు.

**ప్రథమ చికిత్స** వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడగల ప్రదేశానికి తరలించాలని సూచించారు. చల్లని నీటిలో తడిపిన గుడ్డతో శరీరాన్ని తుడవడం ద్వారా శరీర ఉష్ణోగ్రతను తగ్గించే ప్రయత్నం చేయాలన్నారు. ఫ్యాన్ గాలి లేదా చల్లని గాలి తగిలేలా చూడాలని తెలిపారు. ఉప్పు కలిపిన మజ్జిగ, చిటికెడు ఉప్పు కలిగిన గ్లూకోజ్ ద్రావణం లేదా ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణం (ఓఆర్ఎస్) ఇవ్వవచ్చన్నారు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి నీరు లేదా ద్రావణాలు త్రాగించకుండా, వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు. అదేవిధంగా వేసవిలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్ల వద్ద పోస్టర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

# అక్షరాంధ్ర పరీక్షలు విజయవంతం

### పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి
### పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి
### హాస్టళ్లలో గ్యాస్ కొరత లేదు - వాట్సాప్ సేవలు, పి4 మానిటరింగ్, స్వచ్ఛ సర్వేక్షణ్‌పై దృష్టి పెట్టాలి
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో, మార్చి 16(నంది పత్రిక):- జిల్లాలో నిర్వహించిన అక్షరాంధ్ర కార్యక్రమం పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు ముందు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, అన్ని శాఖల జిల్లాధికారులు పాల్గొన్నారు. అక్షరాంధ్ర పరీక్షలు విజయవంతం - అధికారులను అభినందించిన కలెక్టర్ జిల్లాలో మొత్తం 1,01,181 మంది అభ్యాసకులు పరీక్ష రాయాల్సి ఉండగా 1,00,993 మంది హాజరై పరీక్ష రాశారని, కేవలం 88 మంది మాత్రమే గైర్హాజరయ్యారని వెల్లడించారు. తక్కువ సమయంలో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన వయోజన విద్య, డిఆర్డిఏ, డ్వామా, గిరిజన సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ అభినందించారు. అయితే విధులకు హాజరుకాని స్పెషల్ అధికారులకు మెమోలు జారీ చేస్తామన్నారు. అభ్యాసకుల మార్కులను ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు తక్షణమే నిర్ణీత యాప్‌లో నమోదు చేసి వాట్సాప్ గ్రూపులో ధృవీకరించాలని ఆదేశించారు.

**పదో తరగతి పరీక్షలపై సమీక్ష** జిల్లాలో జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో మొత్తం 25,035 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా, అందులో 15,000 మంది ప్రభుత్వ పాఠశాలల నుంచి, 10,035 మంది ప్రైవేట్ పాఠశాలల నుంచి ఉన్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, మెడికల్ క్యాంపులు వంటి కనీస వసతులు తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద పారిశుధ్యం మరియు తాగునీటి సరఫరాను మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని సూచించారు.

**పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు తప్పనిసరి** పరీక్ష గదులు విద్యార్థులకు అనుకూలంగా ఉండాలని, సరైన గాలి వెలుతురు ఉండేలా కిటికీలు, తలుపులు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తమకు కేటాయించిన పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడాలని ఆదేశించారు. విద్యార్థులకు తాగునీరు, పరిశుభ్రమైన టాయిలెట్లు, సరైన బెంచీలు, లైట్లు, ఫ్యాన్లు ఉండేలా చూడాలని తెలిపారు.

**విద్యార్థుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు** పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఏ ఆర్టీసీ బస్సులోనైనా ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం కల్పించాలని అధికారులకు సూచించారు. పరీక్షలు ముగిసిన తర్వాత విద్యార్థులు ఎండలో నిలబడకుండా షెడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. 25 వేల మంది విద్యార్థుల భవిష్యత్తుకు ఈ పరీక్షలు పునాది కావడంతో ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.

**ఈ-ఆఫీస్ వ్యవస్థ అమలు** కోర్టు కేసులకు సంబంధించిన కౌంటర్, వకాలాత్ ఫైళ్లతో సహా అన్ని ఫైళ్లు ఇకపై ఈ-ఆఫీస్ ద్వారానే పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిజికల్ కాపీలపై సంతకాలకు ముందు ఈ-ఆఫీస్‌లో అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. తహసీల్దార్, ఆర్డీఓ మరియు కలెక్టర్ కార్యాలయాల మధ్య జరిగే ఫైళ్ల కదలికలు కూడా పూర్తిగా ఈ-ఆఫీస్‌లోనే ఉండాలని తెలిపారు.

**హాస్టళ్లలో గ్యాస్ సిలిండర్ల సరఫరాపై స్పష్టత** జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, హాస్టళ్లకు సరిపడా సరఫరా ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మొత్తం 155 హాస్టళ్లను తహసీల్దార్లు తనిఖీ చేయాలని ఆదేశించారు.

**వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలు** రాష్ట్ర ప్రభుత్వ వాట్సాప్ సేవల వినియోగంలో రాష్ట్రం 17వ స్థానంనుంచి 9వ స్థానానికి చేరుకుందని కలెక్టర్ తెలిపారు. 95523 00009 నంబర్‌కు "హాయ్" అని మెసేజ్ పంపడం ద్వారా పార్సెల్ బుకింగ్, హాల్ టికెట్లు, మార్కుల వివరాలు వంటి అనేక సేవలను పొందవచ్చని వివరించారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యక్రమాల్లో పాల్గొనే వారు ఈ సేవలను వినియోగించుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశించారు.

**పి4 మానిటరింగ్ - మార్గదర్శి కార్యక్రమం** పి4 మానిటరింగ్‌లో భాగంగా మార్గదర్శులను 'బంగారు కుటుంబం'తో ట్యాగింగ్ చేయడం పూర్తిగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు ప్రతినిధులు ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రతి మార్గదర్శికి ఒక బంగారు కుటుంబాన్ని కేటాయించడం 100 శాతం పూర్తి కావాలని స్పష్టం చేశారు.

**కౌశలం అసెస్‌మెంట్‌పై అసంతృప్తి** జిల్లాలో 49,931 మంది అర్హులలో కేవలం 10,324 మంది మాత్రమే స్కిల్ డెవలప్‌మెంట్ టెస్ట్‌కు హాజరుకావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వారిలో 4,071 మంది మాత్రమే అర్హత సాధించారని తెలిపారు. మిగిలిన వారు ఎందుకు హాజరు కాలేదో అధికారులు సమీక్షించాలని ఆదేశించారు.

**స్వచ్ఛ సర్వేక్షణ్, ఆరోగ్య సూచికలపై దృష్టి** మున్సిపాలిటీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులు సాధించేందుకు క్షేత్రస్థాయిలో పనితీరు మెరుగుపరచాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. సెకండరీ హెల్త్ సూచికల్లో జిల్లా వెనుకబడి ఉందని, దీనిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.

**ఎల్ నినో ప్రభావం ముందస్తు చర్యలు** నంద్యాల జిల్లాల్లో ఎల్ నినో ప్రభావం కారణంగా ఉష్ణోగ్రతలు 50 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసి, తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఐలాండ్ల వద్ద గ్రీన్ షేడ్ నెట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అలాగే ఉపాధిహామీ, పీఆర్ పనులపై కేంద్ర బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.



## ఎరువుల వినియోగాన్ని రైతులు తగ్గించాలి.



వెలుగోడు మార్చి 16 నంది పత్రిక: వెలుగోడు మండలం లోని అన్ని గ్రామాలలో సోమవారం రైతన్న మీ కోసం కార్యక్రమం ఆయా కమిటీ మెంబెర్స్ తో నిర్వహించడం జరిగిందని వ్యవసాయ అధికారిణి స్వాతి అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగాల కృష్ణారెడ్డి, టీడీపీ మండల పార్టీ ప్రెసిడెంట్ కలాం , పశు సంవర్ధక శాఖ ఏ డి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వెలుగోదు పట్టణం లక్ష్మీ నగర్ లో రైతన్న మీ కోసం నిర్వహించడం జరిగింది. రైతులకు పంచ సూత్రాలు, ఎలినో ఎఫెక్ట్ వలన రైతులు తీసుకోవలసిన జాగ్రత్త లు , ఎరువుల వినియోగం తగ్గించడం పై, పిఎండిఎస్ కిట్స్ వినియోగం పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మద్దూరు శీను, రంగయ్య, రైతులు , వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీల అక్రమ అరెస్టులు నశించాలి.

## జల్లె జయరాజు సిఐటియు మండల కార్యదర్శి.



**కేసముద్రం, మార్చి 16(నంది పత్రిక):**అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్ వెళ్తున్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ను అక్రమంగా హౌస్ అరెస్టులు చేస్తూ రాత్రిపూట మహిళలను పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు అన్నారు. అంగన్వాడీల అక్రమ అరెస్టులు నిరసిస్తూ సోమవారం కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు మాట్లాడుతూ గత 30, 35 సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించుకుంటూ ఉద్యోగాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామాల్లోని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించడంలో ముఖ్య భూమిక పోషిస్తూ, ఆరోగ్య సంరక్షణ కోసం పిల్లల ఎదుగుదల కోసం పాటుపడుతున్న అంగన్వాడీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తూ, ఉద్యోగ భద్రత కల్పిస్తూ నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తామని చెప్పి, రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం జరిగే అసెంబ్లీ సమావేశాల్లో అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ కనీస వేతన నేలకు రూ.26 వేలు ఇవ్వాలని, బీమా సౌకర్యం 25 లక్షలు కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ అయిన వారికి తక్షణమే రిటర్మెంట్స్ బెనిఫిట్స్ చెల్లించాలని, రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి సెంటర్లో ఖాళీగా ఉన్న చోట ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా ఉద్యమాలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో లలిత, నిర్మల, రాజమణి, లలిత, జ్యోతి పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు

**ములుగు జిల్లా బ్యూరో, మార్చి 16 ( నంది పత్రిక):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు ఆదేశించారు.సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు భూసంబంధిత సమస్యలు, నివాస గృహాలు, పెన్షన్లు, ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై తమ వినతిపత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా మొత్తం 46 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో భూ సమస్యలు 13, ఇందిరమ్మ ఇండ్లు 4, పెన్షన్ 6, ఉద్యోగాల కల్పన 6, ఇతర శాఖలకు సంబంధించినవి 17 ఫిర్యాదులు ఉన్నాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీపై సంబంధిత శాఖాధికారులు సానుకూలంగా స్పందించి నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించాలని సూచించారు. అలాగే అర్జీలపై తీసుకున్న చర్యల వివరాలను కూడా సంబంధిత అధికారుల ద్వారా నివేదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రైతన్న మీకోసం కార్యక్రమంతో రైతులకు చేయూత

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, మార్చి 16(నంది పత్రిక):-** రైతులకు అవసరమైన సహాయక సహకారాలను అందించడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేసే దిశగా "రైతన్న మీకోసం" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం "రైతన్న – మీకోసం" కార్యక్రమంపై వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా రైతులకు అవసరమైన సేవలు, సాంకేతిక సలహాలు అందించడంతో పాటు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని మార్చి 16 నుంచి 18 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అవసరమైతే మార్చి 23 నుంచి 25 వరకు మరో విడతగా కూడా కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చోట సచివాలయ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రతి రైతు మొబైల్ ఫోన్‌లో ఫార్మర్ యాప్ ఇన్‌స్టాల్ చేయించడంతో పాటు రైతులకు ఫార్మర్ ఐడీ రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ యాప్ ద్వారా రైతుల పంట వివరాలు, భూమి విస్తీర్ణం, సాగు చేస్తున్న పంటలు, పంటలకు తలెత్తే చీడపీడల వివరాలు వంటి సమాచారం సమగ్రంగా నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, డీఆర్ఓ రాము నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రవరం మండల రైతులకు తహశీల్దార్ కీలక సూచనలు



**రుద్రవరం ప్రతినిధి మార్చి 16 (నంది పత్రిక):** రుద్రవరం మండలంలోని ఎనిమిది గ్రామాలైన చందలూరు, చిన్నకంబలూరు, కోటకొండ, మందలూరు, పెద్దకంబలూరు, శ్రీరంగాపురం, టి లింగందిన్నె, వెలగపల్లె గ్రామాలలో ప్రభుత్వం నిర్వహించిన భూ రీ-సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, గతంలో క్షేత్రస్థాయి పరిశీలనకు రాని వారు మరియు వివరాలు అందజేయని పట్టాదారుల భూములను ప్రస్తుతం 'జాయింట్ ఎల్‌పీఎం' లుగా నమోదు చేయడం జరిగిందని రుద్రవరం మండల తహసీల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ సోమవారం తెలిపారు. మండల వ్యాప్తంగా సుమారు 1009 జాయింట్ ఎల్‌పీఎంలు ఉన్నాయని, వీరందరికీ ప్రభుత్వం గొప్ప వెసులుబాటు కల్పిస్తూ జీవో నంబర్ 400ను విడుదల చేసిందని ఆయన పేర్కొన్నారు. దీని ప్రకారం, రైతులు కేవలం 50 రూపాయలు ఆన్‌లైన్ ద్వారా చెల్లించి తమ భూములను వ్యక్తిగత ఎల్‌పీఎంలుగా మార్చుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ అవకాశం జూన్ 30, 2026 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని వివరించారు. ఇదే సమయంలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా గురించి వస్తున్న వదంతులను నమ్మవద్దని, జిల్లాలో గ్యాస్ కొరత ఏమీ లేదని స్పష్టం చేశారు. నంద్యాల కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, అక్రమ నిల్వలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ కావాల్సిన వారు నేరుగా ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా రీఫిల్ బుక్ చేసుకోవచ్చని ఆయన సూచించారు.

# విద్యా రంగానికి బడ్జెట్లో కనీసం 18 శాతం నిధులను కేటాయించాలి.




**కనీస వసతుల కల్పనకై దాతల సహాయం తీసుకునే దుస్థితి ఎందుకు?**

**కార్పొరేట్ పాఠశాలలను మరిపించేలా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలి.**

**టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ డిమాండ్.**

**కేసముద్రం, మార్చి 16(నంది పత్రిక):**తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే బడ్జెట్లో విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి సారించి కనీసం 18శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్వల్ప విరామ సమయంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిపిటిఎఫ్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో ప్రాథమిక పాఠశాల కేసముద్రం విలేజ్ లో, ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు నేతృత్వంలో అర్పనపల్లి పాఠశాలలో నినదిస్తూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది విద్యా వ్యవస్థే అని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. అరకొర నిధులు వెచ్చించి, ప్రభుత్వ బడులు అంటేనే పేదల బడులని గత ప్రభుత్వాలు చిత్రీకరించాయని, ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించడం అంటే అవమానంగా భావించేలా చేశాయని విమర్శించారు. ఇప్పటికైనా ఈ దుస్థితికి చరమగీతం పాడాలని, కార్పొరేట్ పాఠశాలలను మరిపించేలా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని, అందుకు అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతే కాకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చే పిఆర్సి ఇప్పటికే చాలా ఆలస్యమైందని, ఇంకా ఐదు డిఏలు పెండింగ్ లోనే ఉన్నాయని, సరెండర్ లీవ్స్, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్ బకాయిలు సంవత్సరం కాలంగా పెండింగ్ లోనే ఉన్నాయని, తద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న జీవన




వ్యయాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ బడ్జెట్‌లోనే పెండింగ్‌లో ఉన్న అన్నింటినీ ఇచ్చేలా అవసరమైన నిధులను కేటాయించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ఉపాధ్యాయుల ఖాళీ పోస్టుల భర్తీ, పాఠశాల మౌలిక సదుపాయాల మెరుగుదల, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన అన్ని చర్యలను ఈ బడ్జెట్‌లో చేర్చాలని కోరారు. ఇప్పటికే రాజస్థాన్ 18 శాతం, హిమాచల్ ప్రదేశ్ 19 శాతం, అస్సాం 20 శాతం, బీహార్ 21శాతం తమ బడ్జెట్లో కేటాయించాయని గుర్తు చేశారు. విద్యా రంగాన్ని బలోపేతం చేయకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదనే విషయం ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శులు వీసం నర్సయ్య, ఊట్కూరి ప్రణయ్ కుమార్, అప్పాల నాగరాజు ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్, భూక్య శ్రీను, ఎ.రమాదేవి, బి.సురేష్, టి.బిజాయ్, నర్సింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బిచ్చానాయక్ తండా జిపిలో డిఎల్పిఓ విచారణ.

## పొంతన లేని తీర్మానాలు, బిల్లులు.

## రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యంపై ఆగ్రహం.





**కేసముద్రం, మార్చి 16(నంది పత్రిక):** గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన బిచ్చానాయక్ తండ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇసంపల్లి నాగార్జునపై డిఎల్పిఓ స్వరూప ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని బిచ్చానాయక్ తండా గ్రామ పంచాయతీలో సోమవారం డిఎల్పిఓ స్వరూప విచారణ చేపట్టారు. రెండు సంవత్సరాల ప్రత్యేక అధికారుల పాలనలో జరిగిన అవకతవకలపై కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిఎల్పిఓ సందర్శన ఉందనే సమాచారంతో గ్రామ పంచాయతీలో ఉండాల్సిన రికార్డులను కార్యదర్శి ఇంటి నుండి తీసుకురావడం గమనార్హం. అప్పటికప్పుడు కారులో నుండి రికార్డు పుస్తకాలను గ్రామ పంచాయతీలో సిబ్బందిచే పెట్టించాడు. గ్రామ పంచాయతీ నిధుల విషయంలో అవకతవకలు జరిగాయంటూ వారం రోజుల క్రితం గ్రామ సర్పంచ్ వాంకుడోత్ రవి నాయక్ పంచాయతీ కార్యదర్శి ఇసంపల్లి నాగార్జునపై ఎంపీడీవో, డిపిఓ, కలెక్టరేట్లో ఫిర్యాదు చేసిన విషయం విధితమే. సోమవారం రికార్డులను పరిశీలించిన డిఎల్పిఓ ఎంబి లపై డిఈ సంతకం లేదని, గ్రామసభల తీర్మానాలలో ప్రత్యేక అధికారి సంతకం కూడా లేదని, గ్రామ సభల్లో చేసిన తీర్మానాలకు, సమర్పించిన బిల్లులకు పొంతన లేదని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కార్యదర్శి నాగార్జునపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో రికార్డులన్నీ పరిశీలించి పై అధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎలాంటి పనులు చేయకుండా, చేయని వాటికి కూడా లెక్కలు చూపెట్టడం సరైనది కాదని డిఎల్పిఓ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాంకుడోత్ రవినాయక్, ఉప సర్పంచ్ శాంతి వీరన్న, వార్డు సభ్యులు శ్రీదేవి సంతోష్,రాజేష్, నరేష్,కవిత సుమన్, స్థానికులు బాలు, బాషా, శ్రీనివాస్, సురేష్, రాజేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు సన్‌రైజర్స్ హైస్కూల్ విద్యార్థుల ఎంపిక



**ములుగు జిల్లా బ్యూరో, మార్చి 16( నంది పత్రిక)** సన్‌రైజర్స్ హైస్కూల్ విద్యార్థులు క్రీడారంగంలో మరోసారి ప్రతిభను చాటుకున్నారు. హైదరాబాద్‌లోని ఒక్ సో యూనివర్సిటీలో ఈ నెల 19 నుండి 22 తేదీల వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు సన్‌రైజర్స్ హైస్కూల్‌కు చెందిన మొత్తం 15 మంది విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. పాఠశాలలో క్రమం తప్పకుండా అందిస్తున్న క్రీడా శిక్షణ, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లే విద్యార్థులు ఈ స్థాయికి చేరుకున్నారని పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను సన్‌రైజర్స్ హైస్కూల్ కరస్పాండెంట్ పెట్టం రాజు అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. క్రీడలు విద్యార్థుల శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, జట్టు భావన వంటి విలువలను పెంచుతాయని పేర్కొన్నారు. అలాగే క్రీడల ద్వారా సామాజిక నైపుణ్యాలు పెరిగి భవిష్యత్తులో ఉన్నత అవకాశాలు పొందేందుకు దోహదపడతాయని చెప్పారు. రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబర్చి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బలుగురి జనార్దన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం ఆనందంగా ఉందని తెలిపారు. పాఠశాలలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా పి ఈ టీ లు శ్రీకాంత్, శివ, కె. మహిపాల్ విద్యార్థులకు శిక్షణ అందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చి పాఠశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు

# ఇంచెంచెర్వుపల్లిలో గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి భూమిపూజ

**ములుగు జిల్లా బ్యూరో మార్చి 16( నంది పత్రిక )** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఇంచెంచెర్వుపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఇశ్రా, ఉపసర్పంచ్ సరిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సునీత, రాజు, చంద్రు, మురళి, ప్రవళిక, స్రవంతి, సంపత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించాలనే లక్ష్యంతో నూతన గ్రామపంచాయితీ భవన నిర్మాణం చేపడుతున్నట్లు గ్రామ ప్రతినిధులు తెలిపారు. భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు అవసరమైన పంచాయితీ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మద్ది మహేందర్, గ్రామపంచాయితీ సిబ్బంది, విలేజ్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ కామ అశోక్, నిఘా పత్రిక ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బుద్దే రాజు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఉగాది బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి..



**పాణ్యం. నంది పత్రిక.మార్చి 16.**ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం యొక్క ఉగాది బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు టిడిపి ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డిలు సోమవారం ఆవిష్కరించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి యం.రామక్రిష్ణ, ఉగాది ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిలిటరీ సుబ్బారెడ్డి, ప్రధాన అర్చకులు సురేష్ శర్మ సిబ్బంది మొదటిగా కర్నూలు లోని ఎమ్మెల్యే వారి స్వగృహ కార్యాలయము నందు మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి శేష వస్త్రములు, శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఈనెల 19 నుండి 21 వరకు జరుగు ఉగాది బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించి ఎమ్మెల్యే దంపతుల చేతుల మీదుగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తూరు సుబ్బారాయుని ఉగాది బ్రహ్మోత్సవముల యందు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్ పర్సన్.



**కేసముద్రం, మార్చి 16(నంది పత్రిక):**కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు వేం.నరేందర్ రెడ్డిని సోమవారం కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న గచ్చిబౌలిలోని వారి నివాసంలో కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కేసముద్రం తొలి మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్నకు వేం నరేందర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో వచ్చిన ఈ విజయాన్ని పురస్కరించుకుని, నిరంతరం ప్రజాసేవకే అంకితమవ్వాలని, ఎల్లప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ, వారికి కష్టకాలంలో అండగా నిలుస్తూ, వార్డు అభివృద్ధికి తోడ్పడాలని చైర్ పర్సన్ కు సూచించారు.

# మనస్థాపనికి గురై.. బ్రతుకు భారమై ముగ్గురు సెక్యూరిటీ సిబ్బంది ఆత్మహత్య యత్నం...

**ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సెక్యూరిటీ సిబ్బంది..**

**ఈగల్ హంటర్ సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకుల వేధింపులే కారణమంటున్నా సెక్యూరిటీ సిబ్బంది..**

నంద్యాల క్రైం, మార్చి16(నంది పత్రిక):- ఉన్నతాధికారులను, కార్మిక శాఖ అధికారులను కలిసిన ఫలితం లేదని, తమకు న్యాయం జరుగడం లేదని మస్థాపనికి గురై..బ్రతుకు భారమై.. కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలో అర్థం కాక ముగ్గురు సెక్యూరిటీ సూపర్ వైజర్లు సోమవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని పోస్ట్ మార్టం రూమ్ వద్ద ఫినాయిల్ సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారు.విధులు నిర్వహిస్తున్న అక్కడి సెక్యూరిటీ సిబ్బంది వెంటనే వారిని ఆసుపత్రి క్యాజువలిటీలోకి తరలించి వైద్యులకు విషయం తెలపడంతో తక్షణమే వైద్యం అందించడంతో . ముగ్గురు సిబ్బంది చెన్నయ్య, నాగన్న,ఆదినారాయణ లు ప్రాణాపాయ స్థితి నుండి బయట పడ్డారు. వివరాల్లోకి వెళితే నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో సెక్యూరిటీ గార్డ్స్ సూపర్ వైజర్స్ గా విధులు నిర్వహిస్తున్న చెన్నయ్య, నాగన్న, ఆదినారాయణలను లను ఈగల్ హంటర్ సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకులు విధుల నుండి గత 4 నెలల కిందట తొలగించారు. కారణం వీరు సీఐటీయూ లో కీలక పాత్ర పోషిస్తూ ఈగల్ హంటర్ సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకులు చేస్తున్న అక్రమాలను బయట పెడుతూ సిబ్బందికి ఎం ఓ యూ ప్రకారం వేతనాలు ఇవ్వాలని,కనీస వేతనాలు పెంచాలని, న్యాయబద్ధంగా రావాల్సిన వేతనాలలో కోత విధించకుండా ఇవ్వాలని అడిగినందుకు ఈ ముగ్గురిని సస్పెండ్ చేశారు. ఉద్యోగాలు కావాలంటే మేం చెప్పినట్లు వినాలి.. మాపైననే లేబర్ ఆఫీసర్లకు పిర్యాదు చేస్తారా.. మీ ఇష్టం వచ్చిన వాళ్లకు చెప్పుకోండి మిమ్మల్ని విధుల్లోకి తీసుకునేది లేదంటూ ఈ ముగ్గురిని బెదించారు. ఈ విషయం పై ఆసుపత్రి సూపరింటెండెంట్ ను,లేబర్ అధికారులను,చివరకు జిల్లా కలెక్టర్ ను కలిసి తమ సమస్యను విన్నమించుకున్న తమకు న్యాయం జరుగలేదని మనస్థాపనికి గురైన ముగ్గురు సెక్యూరిటీ గార్డ్స్ సూపర్ వైజర్స్ ఆత్మహత్య యత్నానికి



పాల్పడ్డారు. కోలుకున్న వీరు మీడియాతో మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. మమ్మల్ని విధుల్లోకి తీసుకోకపోతే కుటుంబాలు బజారున పడాల్సి వస్తుందని ఆందోళన చెందారు.. ఉద్యోగాలు పోయాక రోజు పూట గడవడమే కష్టంగా ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమను తక్షణమే ఈగల్ హంటర్ సెక్యూరిటీ ఏజెన్సీ విధుల్లోకి తీసుకోవాలని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# ప్యాపిలిలో ఘనంగా 'ఇఫ్తార్ విందు': పాల్గొననున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి



నంది పత్రిక -ప్యాపిలి పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరుల కోసం ఈనెల 18వ తేదీ (బుధవారం) ప్యాపిలి పట్టణంలో భారీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానిక జామియా మసీదు ఆవరణలో డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఆత్మీయ కలయిక ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి మసీదులో జరిగే ప్రత్యేక ప్రార్థనల్లో (దువా) పాల్గొంటారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఆత్మీయంగా ఇఫ్తార్ విందు స్వీకరించనున్నారు. మత సామరస్యాన్ని చాటిచెప్పేలా, రంజాన్ పవిత్రతను గౌరవిస్తూ ప్రతి ఏటా నిర్వహించే ఈ సంప్రదాయాన్ని ఈసారి మరింత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అతిథులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మసీదు ఆవరణను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మతాల మధ్య సోదరభావాన్ని పెంపొందించేందుకు, రంజాన్ మాసపు విశిష్టతను చాటిచెప్పేందుకు ఇటువంటి కార్యక్రమాలు వేదికలుగా నిలుస్తాయి. ప్యాపిలి మండల కేంద్రంలోని ముస్లిం సోదరులు, మత పెద్దలు మరియు అభిమానులు ఈ ఇఫ్తార్ విందుకు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామికి పల్లకి సేవ



బనగానపల్లె మార్చి 16నందిపత్రిక సోమవారం సందర్భంగా యాగంటి దేవస్థానం నందు స్వామిఅమ్మవార్ల పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.పాండురంగా రెడ్డి, ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేష్ రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి లో పని చేస్తూ అక్రమంగా తొలగింపులకు గురై ఆత్మహత్య చేసుకున్న సెక్యూరిటీ గార్డు లకు న్యాయం చెయ్యాలి



**ఈగల్ హంటర్ ఏజెన్సీ చేస్తున్నా బెదిరింపులు అరికట్టాలి**

నంద్యాల ప్రతినిధి. మార్చి 16 . (నంది పత్రిక ):నంద్యాల పట్టణం లో జిల్లా జనరల్ ఆసుపత్రిలో 2014 నుండి సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న యన్.నాగన్న, యన్.చెన్నయ్య, ఎల్.ఆదినారాయణ లు పనిచేస్తున్నారని,కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాకా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ని,రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ ని వేతనాల పెంచాలని కోరగా లో సెక్యూరిటీ గార్డులకు 18,600/- సూపర్వైజర్లకు 21000/- ఇవ్వాలని చేర్చడం జరిగిందని,నాటి నుండి గత నాలుగు నెలల క్రితం వరకు వీళ్ళ ముగ్గురిని అనేక రకాలుగా వేధింపులకు గురిచేసి ట్రాన్స్ఫర్ ల పేరుతో కడప, తిరుపతి లకు పంపించడం జరిగిందని,ఈగల్ అండర్స్ సెక్యూరిటీ ఏజెన్సీస్ పైనే జిల్లా లేబర్ అధికారులకు కంప్లైంట్ చేస్తారా మీరు ఉద్యోగాలు ఏ విధంగా చేస్తారో మేము చూస్తామని బెదిరింపులకు గురిచేయడం జరిగింది. ఆ తర్వాత చర్చల పేరుతో మమ్మల్ని ముగ్గురిని తిరుపతికి పిలిపించి బెదిరించి లేబర్ అధికారులకు దగ్గర చేసిన కంప్లైంట్ ను వెనక్కి తీసుకోకపోతే మిమ్మల్ని శాశ్వతంగా విధుల నుంచి తొలగిస్తామని బెదిరించడం జరిగింది. వెంటనే కర్నూల్ కి వెళ్లి జిల్లా లేబర్ అధికారుల దగ్గర చేసిన కంప్లైంట్ ను వెనక్కి తీసుకోవడం జరిగింది. నాటి నుండి నేటి వరకు విధుల్లోకి తీసుకోక పోవడం వలన మా కుటుంబాలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, అందరము కూలి నాలి చేసుకునే దళిత కుటుంబాలు అని నాలుగు నెలలుగా ఉద్యోగం లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఇంకా కుటుంబము నెగ్గుకు రావడం చాలా కష్టమైన తరుణంలో ఆసుపత్రి ప్రాంగణంలోనే మందు తాగి ఆత్మహత్యకు ఎన్. నాగన్న ఎన్.చెన్నయ్య,ఎల్.



ఆదినారాయణలు ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది. వీరికి నాణ్యమైన వైద్యం అందించాలని, వీళ్ల కుటుంబాలకు న్యాయం చేయాలని, అదేవిధంగా ఈ ఆత్మహత్యకు కారణమైన ఈగల్ హంటర్ సెక్యూరిటీ ఏజెన్సీ పైన చర్యలు తీసుకొని, సెక్యూరిటీ ఏజెన్సీ మీ నంద్యాల ఆసుపత్రి లో ఎలాంటి పనులు లేకుండా ఏజెన్సీని రద్దు చేసేలా చర్యలు చేపట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే మహమ్మద్ గౌస్ జిల్లా కార్యదర్శులు లక్ష్మణ్ బాల వెంకట్ పి వెంకట లింగం లు, సిఐటియు మాజీ జిల్లా సీనియర్ నాయకులు తోటమద్దులు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనీయా కి సమస్యను వివరించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# ప్రారంభమైన పది పరీక్షలు..

**98.87 శాతం హాజరు.. పరీక్షా రాసిన 24,553 విద్యార్థులు..**

**పది నిమిషాలు ఆలస్యం వచ్చిన అనుమతికి అధికారులు గ్రీన్ సిగ్నల్**



నంద్యాల బ్యూరో, మార్చి16(నంది పత్రిక):- పదోతరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుండి ప్రారంభ మయ్యాయి.ఉదయం 9:30 గంటలకు పరీక్షా ప్రారంభం కానుండగా విద్యార్థులు ఉదయం 8 గంటలకే పరీక్షా కేంద్రాల వద్దకు విద్యార్థులు చేరుకున్నారు..జిల్లాలో తెలుగు పరీక్ష ప్రశాంతంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు సజావుగా నిర్వహించబడ్డాయి. జిల్లాలో 130 పరీక్షా కేంద్రాలలో 24,834 విద్యార్థులకు గాను 24553 విద్యార్థులు పరీక్షా రాశారు 98.87 శాతం హాజరయ్యారు.281 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 6 ప్లయింగ్ స్క్వాడ్ టీంలు 42 పరీక్షాకేంద్రాలను జిల్లా విద్యాశాఖాధికారి, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ వ 11 పరీక్షాకేంద్రములను సందర్శించారు. స్టేట్ అబ్జర్వర్ ఎం . అనురాధ 6 పరీక్ష కేంద్రములను తనిఖీ చేశారు. సోమవారం మొత్తం 59 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. 70 మంది సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి సజావుగా పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడిన సార్వత్రిక విద్యాపీఠము పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో భాగంగా సోమవారం తెలుగు, ఉర్దూ పరీక్షలు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నిర్వహించారు.ఈ పరీక్షలకు జిల్లాలోని 5 పరీక్షా కేంద్రాలలో 501 మంది విద్యార్థులకు గాను 468 విద్యార్థులు (93.41శాతం హాజరుకావడం జరిగింది. 33 మంది విద్యార్థులు గైర్హాజరు కావడం జరిగింది. అన్ని పరీక్షా కేంద్రాలలో సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి పకడ్బందింగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని డి ఈ ఓ తెలిపారు.

# తర్తూరు జాతరను విజయవంతం చేయాలి...





జూపాడుబంగ్లా: మార్చి:16: (నంది పత్రిక ) మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో సోమవారం శ్రీ శ్రీ శ్రీ తర్తూరు లక్ష్మి రంగనాథ స్వామి దేవస్థానంలో నిర్వహించిన జాతర కమిటీ వారి ఆధ్వర్యంలో జాతర నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందికొట్కూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ జాతర విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమిష్టిగాపనిచేయాలన్నారు. ప్రజల భద్రతను నిర్ధారించడం ట్రాఫిక్ మరియు రవాణా సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు, వైద్యం సౌకర్యాలు కల్పించాలన్నారు. జాతర సురక్షితంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. దేవాదాయ ఆవరణంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తర్తూరు దేవాదాయ కమిటీ చైర్మన్ ముండడి నారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, మండల ఎంపీపీ నీలమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గిరిశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధక్షురాలు ప్రసన్న లక్ష్మి, అబ్జర్వర్ దేవుళ్ళ మురళి, తర్తూరు రమణారెడ్డి, రామ్మోహన్ రెడ్డి,ఐజజ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, సోసైటీ చైర్మన్ శ్రీనివాసులు, వేణుగోపాల్ రెడ్డి, దొరబాబు రెడ్డి, శ్రీరాములు, నాగిరెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, సంపంత్ కుమార్ యాదవ్, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పంచసూత్రాలతో వ్యవసాయం లాభసాటి

ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి16, నంది పత్రిక పంచ సూత్రాల పథకంతో వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు ప్రతి రైతు ఇంటికి వెళ్లి వ్యవసాయాన్ని అభివృద్ధి బాటలో పయనించే విధంగా మెళకువలు వివరించాలని ఆళ్లగడ్డ మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని బాచేపల్లె, కృష్ణాపురం తదితర గ్రామాలలో రైతన్న మీకోసం వారోత్సవాలలో బాగంగా రైతులకోసం రూపొందించిన పంచసూత్రాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరైతు కుటుంబానికి అన్నదాత సుఖీభవ, ఫార్మర్ అఫ్ అలాగే ఎపిఎఫ్ఆర్ తప్పకుండా నమోదు చేయించి కోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలలోనీ ప్రతి రైతు కుటుంబాల ఇంటి వద్దకే వెళ్లి వ్యవసాయశాఖ రూపొందించిన పంచసూత్రాల గురించి వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోని సిబ్బందికి సహకరించాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి, కృష్ణాపురం టీడీపీ నాయకులు శివారెడ్డి, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, ఉద్యానవన సహాయకుల సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల వినియోగాన్ని రైతులు తగ్గించాలి.



వెలుగోడు మార్చి 16 నంది పత్రిక: వెలుగోడు మండలం లోని అన్ని గ్రామాలలో సోమవారం రైతన్న మీ కోసం కార్యక్రమం ఆయా కమిటీ మెంబెర్స్ తో నిర్వహించడం జరిగిందని వ్యవసాయ అధికారిణి స్వాతి అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగాల కృష్ణారెడ్డి, టీడీపీ మండల పార్టీ ప్రెసిడెంట్ కలాం , పశు సంవర్ధక శాఖ ఏడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వెలుగోడు పట్టణం లక్ష్మీ నగర్ లో రైతన్న మీ కోసం నిర్వహించడం జరిగింది. రైతులకు పంచ సూత్రాలు, ఎలినో ఎఫెక్ట్ వలన రైతులు తీసుకోవలసిన జాగ్రత్త లు , ఎరువుల వినియోగం తగ్గించడం పై, పిఎండిఎస్ కిట్స్ వినియోగం పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్, భూత్ ఇన్చార్జిలు చమన్, ఇంతియాజ్,బక్క శంకర్ రెడ్డి, బండి శివ నారాయణ రెడ్డి,మద్దూరు శీను, రంగయ్య, రాజు, రైతులు , వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్యాపిలిలో 17 న గ్రామ పంచాయతీ ఆదాయ వనరుల బహిరంగ వేలం

నంది పత్రిక -ప్యాపిలి ప్యాపిలి గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ ఆదాయ వనరులపై 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను వసూలు హక్కుల కోసం మంగళవారం మార్చి 17న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. రేపు ఉదయం 10:30 గంటలకు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఈ వేలం పాట జరుగుతుంది. ఈ క్రింది విభాగాలకు సంబంధించి పన్ను వసూలు చేసుకునే వారపు సంత దినసరి మార్కెట్ బస్టాండ్ ఫీజు వసూలు కబేలా వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 8,00,000/- ఎనిమిది లక్షల రూపాయలు) ధరావత్తు మొత్తాన్ని ముందుగా పంచాయతీ కార్యాలయంలో చెల్లించాల్సి ఉంటుంది. ధరావత్తు చెల్లించిన వారు మాత్రమే వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు అర్హులు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఈ వేలం నిర్వహించబడుతుంది. గ్రామ పంచాయతీ ఆదాయాన్ని పెంపొందించే ఈ వేలం పాటకు ఆసక్తి గల కాంట్రాక్టర్లు, వ్యాపారులు సకాలంలో హాజరుకావాలని పంచాయతీ అభివృద్ధి అధికారి కోరారు.

# గ్యాస్ సిలిండర్ల కొరతపై.. కేంద్ర వైఫల్యమని ఎస్‌డిపీఐ ఆందోళన.



వెలుగోడు, మార్చి 16 నంది పత్రిక: దేశంలో ఏర్పడిన ఇంధనం మరియు గ్యాస్ సంక్షోభానికి నిరసనగా సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డిపీఐ) శ్రీశైలం అసెంబ్లీ ఆధ్వర్యంలో సోమవారం వెలుగోడు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది.పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదల వల్ల సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్డీపీఐ శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన ధరలను నియంత్రించడంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.ధరల పెరుగుదల కారణంగా మధ్యతరగతి మరియు పేద ప్రజల జీవితం మరింత కష్టతరంగా మారింది. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇంధన ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుందని. గ్యాస్ మరియు ఇంధన ధరల పెరుగుదల కారణంగా ప్రజలు ఆందోళన చెందుతున్నారని, ప్రజలపై భారాన్ని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు.నిరసన అనంతరం వెలుగోడు తహశీల్దార్ శ్రీనివాసులు గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్డీపీఐ శ్రీశైలం అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గౌస్ మొహిద్దీన్, సెక్రెటరీ తౌసిఫ్, కోశాధికారి మొయిన్, కమిటీ సభ్యులు ఫయాజ్, ఇంతియాజ్, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# పాలపై రైతులకు అవగాహన పాలసేకరణ కేంద్రం తనిఖీ



వెలుగోడు, మార్చి 16 నంది పత్రిక: వెలుగోడు మండలం మోతుకూరు గ్రామంలో ఉన్న పాలసేకరణ కేంద్రాన్ని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు (ఏ.డి) వెంకటేశ్వర్లు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాల నాణ్యతను పెంచాలని, పాల సాంద్రతే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. పాల సేకరణ పరికరాలను పరిశీలించి, పాలను తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే రైతుల పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా గాలికుంటు వ్యాధి తీవ్రత, లక్షణాలు, నివారణ చర్యల గురించి రైతులకు సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు వివరించారు. అనంతరం వ్యాధుల నివారణకు సంబంధించిన సమాచార కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వెలుగోడు సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు, మోతుకూరు పశువైద్యులు డాక్టర్ కిషోర్ కుమార్ రెడ్డి, శాఖ సిబ్బంది ఉన్నారు. అలాగే గ్రామ పెద్దలు సుధాకర్ రెడ్డి, గ్రామ నాయకులు సుధాకర్ రెడ్డి, రమణా రెడ్డి, సురేష్ రెడ్డి, రామ నాయుడు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం..

**ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు..**



వెలుగోడు, మార్చి 16 నంది పత్రిక: పొట్టి శ్రీరాములు దేశానికి చేసిన సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువరానివని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్య వైశ్య నాయకులు తెలిపారు.వెలుగోడు పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో సోమవారం పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.అనంతరం లిటిల్ ఏంజిల్స్ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగాల కృష్ణారెడ్డి, వాసవి క్లబ్ సభ్యులు, ఆర్య వైశ్య నాయకులు తాళ్లూరి సంజీవయ్య ప్రసాద్, బాదం నాగేంద్ర, బలసా రాము, తాళ్లూరి నాగరాజు, లాలం మల్లికార్జున, తాళ్లూరి రవి ప్రసాద్, మారం సంపత్, లాలం రామకృష్ణ, నాగార్జున, టీడీపీ నాయకులు అబ్దుల్ కలాం, ఖలీల్ ఖాన్ ,లిటిల్ ఏంజిల్స్ కరస్పాండెంట్ డా. ఇమ్మానియేల్,ఆర్య వైశ్య నాయకులు మరియు స్థానిక నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.

# నంద్యాల హిందూ స్మశాన వాటిక స్వర్గధామం వెబ్ సైట్ ఆవిష్కరణ

**వెబ్ సైట్ ప్రారంభించిన వెదుర్ల రామ చంద్ర రావు, డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ**

**స్వర్గధామం అభివృద్ధిలో నవనిర్మాణ సమితి సేవలు ప్రశంసనీయం: వెదుర్ల రామ చంద్ర రావు**

**స్వర్గధామం స్మశాన వాటిక అభివృద్ధికి అందరూ సహకరించాలి: డాక్టర్ రామకృష్ణారెడ్డి.**

**స్వర్గధామం స్మశాన వాటిక అందమైన బృందావనంలా తీర్చిదిద్దాము: డాక్టర్ మధుసూదనరావు**

నంద్యాల నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన స్వర్గధామం హిందూ స్మశాన వాటికల వెబ్ సైట్ మధుమణి సమావేశ భవనంలో నవనిర్మాణ సమితి అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామ చంద్ర రావు, రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి ప్రారంభించారు. స్వర్గధామం వెబ్ సైట్ ను నంద్యాల నేషనల్ కంప్యూటర్స్ నిర్వాహకులు షణ్ముఖ శ్రీనివాస్, బోయిలకుంట్ల గ్రామ నివాసి సాయినాథ్ రెడ్డి సారథ్యంలో యువ సాంకేతిక ఇంజనీర్లు గౌసియా, లహరి, మణికుమార్ లు పూర్తి ఉచితంగా సేవా దృక్పథంతో రూపొందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన రావు మాట్లాడుతూ నంద్యాల ఆంజనేయ స్వామి దేవాలయం వెనుక ఉన్న స్మశాన వాటిక, పి.వి. నగర్ సమీపంలో ఉన్న స్మశాన వాటికలను పరిశుభ్రమైన, స్మశాన వాటికలుగా పట్టణ ప్రజల సహకారంతో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఇక్కడ అందుతున్న సేవలు గురించి ఎక్కడ ఉన్న వారైనా తెలుసుకోవడం కోసం,వీటి అభివృద్ధి కొరకు సహాయం చేయ దలుచుకున్న వారికి అనువుగా వెబ్ సైట్ రూపొందించడం జరిగిందన్నారు. అనాధ శవాలకు పూర్తి ఉచితంగా సేవలను అందించడం జరుగుతున్నదని చెప్పారు.

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి,ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్ర రావు మాట్లాడుతూ మృతి చెందిన ప్రతి హిందువు కు గౌరవంగా అంత్యక్రియలను నిర్వహించుకునే విధంగా స్వర్గధామం నిర్వాహకుల సేవలు ప్రశంసనీయమన్నారు. రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వర్గధామం చేస్తున్న సేవలు వివిధ సోషల్ మీడియాల ద్వారా ప్రతి ఒక్కరికి తెలియవలసిన




అవసరం ఉందన్నారు.స్వర్గధామం స్మశాన వాటిక అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి. రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల స్వర్గధామం పట్టణంలోనే కాకుండా పరిసర గ్రామాలకు కూడా సేవలు అందించడం అభినందనీయమన్నారు. నవనిర్మాణ సమితి వ్యవస్థాపకులు శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ మృతదేహాలను భద్రపరచడానికి శీతలీకరణ కేంద్రాన్ని భవిష్యత్తు లో ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నవనిర్మాణ సమితి వ్యవస్థాపకులు శివకుమార్ రెడ్డి, పట్టణ ప్రముఖులు గెలివి రామకృష్ణ, శేషు బాబు, కశెట్టి కృష్ణమూర్తి, ప్రముఖ న్యాయవాది రావినూతల దుర్గాప్రసాద్, పరమేశ్వర రాజశేఖర్, దేవరశెట్టి శ్రీనివాసులు, ద్వారకా వసంత్, దాతలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# జిల్లా రెడ్ క్రాస్‌కు నిధుల సేకరణలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవాలి

**ఉద్యోగుల ద్వారా నిధుల సేకరణకు ఆన్‌లైన్ డొనేషన్ గోడపత్రిక ఆవిష్కరణ**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**




**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 16 నంది పత్రిక** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖకు నిధుల సేకరణను మరింత విస్తృతంగా చేపట్టి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను కోరారు. జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం ఉద్యోగుల ద్వారా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖకు నిధుల సేకరణ కోసం రూపొందించిన లిఆన్‌లైన్ డొనేషన్ పోస్టర్ (గోడపత్రిక)లిను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలకు మరింత బలం చేకూర్చేందుకు ఆన్‌లైన్ ద్వారా విరాళాల సేకరణ కోసం ప్రత్యేక డ్యాష్‌బోర్డ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు, ఉద్యోగులు అందరూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని వివిధ భాగస్వామ్య వర్గాల ద్వారా నిధులను సమీకరించాలని సూచించారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నిధుల సేకరణలో రాష్ట్రంలో మన జిల్లా ప్రథమ స్థానంలో నిలిచే విధంగా సమన్వయంతో కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఆన్‌లైన్ డొనేషన్ వ్యవస్థ ద్వారా శాఖల వారీగా, మండలాల వారీగా నిధుల సేకరణపై సమగ్ర నివేదికలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కేవలం 24 గంటల వ్యవధిలోనే ఈ డ్యాష్‌బోర్డ్‌ను రూపొందించిన ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కిరణ్‌ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. రెడ్ క్రాస్ సంస్థ సమాజంలో అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు, వైద్య సేవలు, రక్తదాన శిబిరాలు, విపత్తు సమయంలో సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు, సేవా సంస్థలు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమ గోదావరి జిల్లా చైర్మన్ డా.భద్రిరాజు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు ప్రయోజనాలు రెట్టింపు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తుంది



**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం (తాడేరు): బ్యూరో చీఫ్ మార్చి 16, నంది పత్రిక** రైతన్నల ప్రయోజనాలను కాపాడుతూ మరింత ఆర్థిక అభివృద్ధిని సాధించే దిశగా ప్రభుత్వం నిరంతరాయ చర్యలు చేపట్టిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారులి. భీమవరం మండలం తాడేరు గ్రామంలో వీరభద్ర స్వామి దేవాలయం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "రైతన్న నీకోసం" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు మరియు పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు సంయుక్తంగా పాల్గొని రైతుల ప్రయోజనాలను వివరించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రైతు ప్రయోజనాలు రెట్టింపు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరాయంగా కృషి చేస్తున్నదన్నారు. దీనిలో భాగంగా నేడు రైతన్న నీకోసం కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. రైతులు సాంకేతికను అందిపుచ్చుకుని పెట్టుబడిని తగ్గించుకోవాలన్నారు. డ్రోన్ వినియోగంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందవచ్చు అన్నారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఆరు రోజులపాటు రైతన్న నీకోసం కార్యక్రమాన్ని చేపట్టడానికి నిర్దేశించిందన్నారు. దీనిలో భాగంగా మార్చి 16,17,18 మరియు 23,24,25 తేదీలలో వ్యవసాయ, పశు సంవర్థక, మత్స్య శాఖల అధికారులు, సిబ్బంది జిల్లాలోని ప్రతి రైతు ఇంటికి వెళ్ళి రైతు ప్రయోజనాలను, వ్యవసాయంలో సాంకేతికత జోడింపు, పంట మార్పిడి ప్రయోజనాలు, రైతు యాప్ ప్రయోజనాలు, తదితర అంశాలపై రైతులకు వివరించనున్నట్లు తెలిపారు. ప్రతి రైతు తప్పనిసరిగా రైతు యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వినియోగించేలా విఎఎలు అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ రైతుయాప్ పై రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, టెక్నాలజీ వినియోగం, వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, వ్యవసాయ అధికారులు ఫోన్ నంబర్లు, తెగుళ్ళకు అనుగుణంగా పురుగుమందుల మందుల వినియోగం తదితర అంశాలపై వివరించడం జరిగింది. భీమవరం శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలను చేస్తున్నారని, దీనిలో భాగంగా అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్క రైతు ఖాతాలో మూడు విడతలుగా రూ.20 వేల రూపాయలను పెట్టుబడి సాయంగా జమ చేయడం జరిగిందన్నారు. పోలవరం పూర్తి అయితే మూడు పంటలు పండించుకునే అవకాశంతో పాటు పంట భూముల విలువ కూడా పెరుగుతాయన్నారు. మార్కెట్లో డిమాండ్ ఆధారిత పంటలు, సన్న రకాలను పండించాలని సూచించారు. మన జిల్లాలో పండించేది ఎక్కువగా ఎగుమతికి వెళ్తుందని, స్థానిక ప్రజలు వినియోగించే రైతులను మాత్రమే పండించాలని సూచించారు. జిల్లాలోని పంట భూములకు అనువైన సన్న రకాలను పండించడానికి వ్యవసాయ శాఖ పూర్తి సహకారం అందించాలన్నారు. రైతులకు మేలు జరిగే విధంగా పుంత రోడ్లను మార్కెట్ యార్డ్స్ ద్వారా నిర్మించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వారి ఆదేశాల మేరకు పుంత రోడ్ల నిర్మాణాలు జరుగుతాయన్నారు. జిల్లాలో సాగునీరు పారుదలలో ఇబ్బంది కారణంగా పొలాలు



దెబ్బతింటున్నాయని, కాలువలు, డ్రెయిన్ లు పూడికతీత పనులు, సీమౌత్ డ్రగ్గింగ్ పనులు, ఉప్పుటేరు ప్రక్షాళన పనులను చేయాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి వివరించడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. నాన్ ఆక్వా జోన్లో కూడా విద్యుత్ సబ్సిడీ పై అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ముందుకు వస్తే సబ్సిడీతో మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. చివరిగా రైతన్న సేవలో.. మన మంచి ప్రభుత్వం కరపత్రాన్ని జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ పి.జైకర్ జాన్సన్, ప్రత్యేక అధికారి పి.రామాంజనేయ ప్రసాద్, తహసిల్దార్ రావి రాంబాబు, ఎంపీడీవో ఎన్. మురళి గంగాధర్, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ బండారి రామకృష్ణ, స్థానిక కూటమి నాయకులు ఈ.మురళీకృష్ణ, సిహెచ్ వెంకటేశ్వరరావు, హేమ లక్ష్మి, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు జాతికి శాశ్వత ప్రేరణ

**125వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతి బ్యూరో చీఫ్ మార్చి 16 నంది పత్రిక** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన పొట్టి శ్రీరాములు త్యాగం భారత చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన నిరాహార దీక్ష, అచంచల సంకల్పం తెలుగు జాతి చరిత్రలో అజరామరంగా నిలిచిపోయిందని కొనియాడారు. పొట్టి శ్రీరాములు మహోన్నత త్యాగానికి గుర్తింపుగా నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో 58 అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం చారిత్రాత్మక ఘట్టమని మంత్రి తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచేలా ఈ విగ్రహం తరతరాలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. 1952లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించారు. ఆయన త్యాగం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమై, చివరకు 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడేందుకు మార్గం సుగమమైంది. భాషా ఆధారంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు కూడా ఆయన త్యాగం ప్రధాన కారణంగా నిలిచింది. ఆయన త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం సాధ్యమైందని, తెలుగు జాతి చరిత్రలో ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## వేసవిలో ఎండ తీవ్రతను ఎదుర్కొనేందుకు అధికారులు ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం: బ్యూరో చీఫ్ మార్చి 16, నంది పత్రిక** రాబోయే వేసవిలో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశాలు ఉన్న నేపథ్యంలో జిల్లా అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. పీజీఆర్ఎస్ అనంతరం రెవెన్యూ, విద్యాశాఖ, పోలీస్, సమాచార పౌర సంబంధాల శాఖ, ఫైర్, డీఆర్‌డీఏ, మెప్మా, ఆర్టీసీ, సర్వే, లేబర్, స్వర్ణ గ్రామంస్వర్ణ వార్డు, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ వేసవిలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వడదెబ్బ కారణంగా ఒక్కరికైనా హాని జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అధికంగా రాకపోకలు చేసే ముఖ్య కూడళ్ళు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు, పాఠశాలలు వంటి ప్రదేశాలను గుర్తించి అక్కడ తాగునీటి సదుపాయం కల్పించాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైన చోట్ల చలువ పందిర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఎండ తీవ్రతకు గురికాకుండా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ అధికారులు తగిన బస్సు సర్వీసులు నడపాలని సూచించారు. విద్యార్థులు ప్రయాణించే ప్రధాన రూట్లలో తాగునీటి సదుపాయం కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని గ్రామపంచాయతీల పరిధిలో కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థలు, లయన్స్ క్లబ్ వంటి సేవా సంస్థల సహకారంతో త్రాగునీరు, మజ్జిగ వంటి సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే కార్మికులకు తాగునీటి కొరత లేకుండా ఏర్పాట్లు చేయాలని, వడగాలుల నుండి రక్షణకు అవసరమైన సూచనలు ఇవ్వాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వేసవిని దృష్టిలో ఉంచుకుని తగిన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎవరైనా ఎండ తీవ్రత కారణంగా అస్వస్థతకు గురైతే అత్యవసర వైద్య సేవలు వెంటనే అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. పశువులు తాగేందుకు నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలన్నారు. రెవెన్యూ శాఖ ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ప్రజలకు ఎండ తీవ్రతపై అప్రమత్తత సూచనలు ఇవ్వాలని తెలిపారు. అగ్నిమాపక శాఖ ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు సంభవించిన వెంటనే స్పందించేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. డీఆర్‌డీఏ, మెప్మా శాఖలు తమ పరిధిలోని డ్వాక్రా మరియు స్వయం సహాయక సంఘాల ద్వారా వేసవిలో అవసరమైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ నగరాలు మరియు పట్టణాల్లో ట్రాఫిక్ రద్దీ లేకుండా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వేసవి తీవ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేలా డాక్యుమెంటరీలు రూపొందించి సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. వేసవిలో జిల్లాలో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డీఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్ ద్వారా ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టిలో సారించాలి:

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 16 నంది పత్రిక** ప్రజల నుండి అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా సత్వర పరిష్కారం చేయాలని సూచించారు. అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, వారికి సంతృప్తి కలిగే విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డి.ఆర్.ఓ బి.శివన్నారాయణ రెడ్డి, తదితర అధికారులు ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్ ద్వారా వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఏదైనా కారణంగా ఫిర్యాదు పరిష్కారం సాధ్యం కాకపోతే, దానికి గల కారణాలను లబ్ధిదారులకు అర్థమయ్యే విధంగా ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని సూచించారు. నేడు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 141 అర్జీలు, రెవెన్యూ క్లినిక్‌లో 26 అర్జీలు స్వీకరించబడినట్లు తెలిపారు. భూ సంబంధిత సమస్యలు, కొత్తగా వికలాంగ మరియు వితంతు పెన్షన్లు, గృహ నిర్మాణం, సీనియర్ సిటిజన్ల సమస్యలు, ఆరోగ్య అంశాలకు సంబంధించిన పలు ఫిర్యాదులు ప్రజల నుండి అందినట్లు తెలిపారు. అందిన ఫిర్యాదుల్లో పి.ఎం. కిసాన్ పథకం పెట్టుబడి సాయం అందలేదని, గ్రామాల్లో డ్రైనేజీ సదుపాయం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వికలాంగ పెన్షన్ మంజూరు చేయాలని, భూముల హద్దులు నిర్ణయించాలని, విద్యుత్ వైర్లు తొలగించాలని వంటి సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారు. ఈ సమావేశంలో జిల్లా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్.వెంకటేశ్వరరావు, వృద్ధుల సంక్షేమ అప్పీల్లేట్ ట్రిబ్యునల్ సభ్యుడు మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 16 నంది పత్రిక** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే అమరావతిలో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఆవిష్కరించిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మరియు పలువురు జిల్లా అధికారులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల గౌరవం, స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవిగా నిలిచిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని ఆమె అన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోదరణ వంటి ఆశయాల సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహానుభావుడని పేర్కొన్నారు. **పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు** అంతకు ముందు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డి.ఆర్.ఓ బి. శివన్నారాయణ రెడ్డి మరియు పలువురు జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యోద్యమంలోనూ, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనలోనూ అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం అపూర్వమని అన్నారు. తెలుగు ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన మహనీయునిగా ఆయనను స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఏ.వి.సూరిబాబు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి.అరుణ కుమారి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి.పుష్పరాణి, డి.ఆర్.డి.ఏ పి.డి ఎం.ఎస్.ఎస్ వేణుగోపాల్, డి.పి.ఓ ఎం.రామనాథరెడ్డి, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీలక్ష్మి, డి.ఎస్.ఓ ఎన్.సరోజ, కలెక్టరేట్ ఏవో ఎం.వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు..



## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

**మంత్రాలయం, మార్చి 16,) :** మండల కేంద్రమైన మంత్రాలయం లోని పరిమళ విద్యానికేతన పాఠశాలలో సోమవారం పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు 946 విద్యార్థులు గాను 932 విద్యార్థులు హాజరయ్యారని, ,14మందిగైర్హాజరు అయినట్లు మండల విద్యాధికారి నాగభూషణం తెలిపారు. **పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్ , సిఐ** మంత్రాలయంలోని శ్రీ పరిమళ పాఠశాలలో జరుగుతున్న పది పరీక్షలు కేంద్రాన్ని మంత్రాలయం తహశీల్దార్ రమాదేవి , మంత్రాలయం సిఐ రామాంజులు పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ బాస్కర్ , మహిళ పోలీసు విజయకుమారి , తదితరులు ఉన్నారు.



# చంద్రబాబు నాయకత్వంలోనే మైనారిటీల సంక్షేమం







**-రూ.6000 కోట్లు పైగా కేటాయించిన రాష్ట్రం ఏపీనే**

**-గత ప్రభుత్వంలో మైనారిటీల సంక్షేమం సున్నా**

**-కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్ భవన్ లను పూర్తి చేయని గత ప్రభుత్వం**

**-రాష్ట్రస్థాయి ఇఫ్తార్ విందు సమావేశంలో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి,మార్చి16. నంది పత్రిక:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుండి నేటి వరకు ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యలతో కూడిన సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం విజయవాడ ఏ- కన్వెన్షన్ సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రస్థాయితో పాటు, అన్ని జిల్లాలలో సాయంకాలం ఉపవాస దీక్ష విరమణ ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.50 కోట్లు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఏ-కన్వెన్షన్ లో ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన ముస్లిం మైనారిటీలను ఉద్దేశించి మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రసంగించారు. రాష్ట్రం కోసం,రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి చంద్రబాబు అని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని, ఈ ఘనత చంద్రబాబుకి దక్కుతుందని అన్నారు. రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటుకు రూ. 1.50కోట్లు నిధులు విడుదల చేసిన ఘనత కూడా చంద్రబాబుదే నని అన్నారు.లి

**మైనారిటీ కుటుంబాలకు అండగా "తల్లికి వందనం"** రాష్ట్రంలో అమలవుతున్న తల్లికి వందనం పథకం ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలు, శ్రామిక కుటుంబాల్లోని పిల్లల చదువుకు విశేషంగా లబ్ధి చేకూరుతోందని మదనపల్లెలో తనకు ఎదురైన ఒక ప్రత్యక్ష ఉదాహరణ అంశాన్ని మంత్రి ఫరూక్ సమావేశంలో వెల్లడించారు. ఏ ప్రభుత్వంలో మైనారిటీలకు మేలు జరిగిందన్న విషయాన్ని మైనారిటీలందరూ గుర్తించి గుండెల్లో పెట్టుకోవలసిన అవసరం ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. మదనపల్లెలో తాను ఒక సమావేశానికి హాజరు అయిన నేపథ్యంలో ఒక ముస్లిం వ్యక్తి వచ్చి తనకు దండ వేశారని, నాకెందుకు వేస్తున్నారని అడగగా.. తనకు 12 మంది పిల్లలు.. అందులో 6 మందికి తల్లికి వందనం మంజూరు అయిందని చెప్పి సంతోషం వ్యక్తం చేశారన్నారు. దీన్నిబట్టి తల్లికి వందనం పథకం తో మైనారిటీలు, పేదలు, శ్రామిక కుటుంబాలలోని పిల్లలకు ఎంత మేలు జరిగిందన్న విషయం, చదువుకు ఇచ్చిన ప్రాధాన్యత నెరవేరిందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని మంత్రి ఫరూక్ అన్నారు. ఏపీలో మైనారిటీల సంక్షేమం కోసం రూ. 6000 కోట్ల బడ్జెట్ ను కేటాయించిన ఘనత దేశం లోని ఏ రాష్ట్రంలో కూడా లేదన్నారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా రూ. 3000 కోట్లతో మైనారిటీల సంక్షేమం కు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి నాంది పలికిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు.

**గత ప్రభుత్వంలో మైనారిటీల సంక్షేమం సున్నా** 2019-2024 గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి ఒక్క పైసా ఖర్చు చేయలేదని, అభివృద్ధి సున్నా అని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు. టిడిపి ప్రభుత్వంలో 342 షాదిఖానాలు నిర్మించడం జరిగిందన్నారు. అయితే కేవలం రెండు షాదీఖానాలను మాత్రమే గత ప్రభుత్వం నిర్మించిందని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం విజయవాడలో హౌస్ కు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. గుంటూరులో క్రిస్టియన్ భవన్ కు, కడపలో హజ్ హౌస్ కు నిధులు కేటాయించి దాదాపుగా నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సొంత ఊరు పులివెందులలో కూడా షాది ఖానా నిర్మించలేదని, కడపలో హజ్ హౌస్, గుంటూరులో క్రిస్టియన్ భవన్ ల నిర్మాణాలను కూడా పట్టించుకోకుండా, పెండింగ్ పనులను పూర్తి చేయలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం, ఉపాధి కోసం ఆటోనగర్ లను ఏర్పాటు చేసి, భూములు కేటాయించిన ఘనత కూడా చంద్రబాబు దేన ని అన్నారు. నంద్యాల, గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాల్లో ఆటోనగర్ లు చంద్రబాబు హయాంలోనే ఏర్పాటు అయిన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. 2014-2019 టిడిపి ప్రభుత్వ హయాంలో 49,161 మంది ఉపాధి కోసం రూ.280 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మైనారిటీ యువత శిక్షణ కోసం 41088 మందికి రూ. 53.89 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు.ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం స్వయం ఉపాధి, నైపుణ్య శిక్షణకు ప్రత్యేకంగా కేంద్రాలను ఏర్పాటు చేసి మైనారిటీల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. మైనారిటీలందరూ గుండె మీద చేయి వేసుకొని ఏ ప్రభుత్వమైతే తమ సంక్షేమానికి కృషి చేసిందో, ఆ ప్రభుత్వానికి పూర్తి మద్దతుగా నిలవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. రంజాన్ కు ఒకరోజు ముందు హిందువుల పర్వదినం ఉగాది, మరుసటి రోజు రంజాన్ పర్వదినాల సందర్భంగా మత సామరస్యానికి ప్రతీకగా హిందువులు,ముస్లిం లందరికీ ఉగాది, రంజాన్ శుభాకాంక్షలను రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు
## మొదటిరోజు ముగ్గురు గైర్హాజరు





**రుద్రవరం ప్రతినిధి మార్చి 16 (నంది పత్రిక):** మండల వ్యాప్తంగా పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండల కేంద్రమైన రుద్రవరంతో పాటు నరసాపురం గ్రామంలోని పరీక్షా కేంద్రాల్లో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. రుద్రవరం జడ్పీహెచ్ పాఠశాల కేంద్రంలో మొత్తం 222 మంది విద్యార్థులకు గాను ఒకరు గైర్హాజరు కాగా, నరసాపురం థామస్ పాఠశాల కేంద్రంలో 176 మంది విద్యార్థులకు గాను ఇద్దరు గైర్హాజరైనట్లు పరీక్షల చీఫ్ సుబ్బరాయుడు వెల్లడించారు. మండలవ్యాప్తంగా మొత్తం ముగ్గురు విద్యార్థులు మొదటిరోజు పరీక్షకు డుమ్మా కొట్టారు. పరీక్షల నిర్వహణను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి రామసుబ్బయ్య, సిట్టింగ్ స్క్వాడ్ అధికారి గురు ప్రసాద్‌లు నిశితంగా తనిఖీ చేశారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిబంధనల ప్రకారం పరీక్షలు సజావుగా సాగాయని అధికారులు తెలిపారు.

## తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.

**బేతంచెర్ల మండల తహసిల్దార్ నాగమణి.**



**బేతంచెర్ల మార్చి 16 (నందిపత్రిక)** బేతంచెర్ల పట్టణంలోగల తహసీల్దార్ కార్యాలయం లో పనిచేసే డిప్యూటీ తహసీల్దార్ ఆఫీస్ సబ్ ఆర్డినేట్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అసిస్టెంట్,జూనియర్ అసిస్టెంట్, విఆర్వోలు,విఎఓలు అటెండర్ తదితర సిబ్బంది తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని,తహసీల్దార్ నాగమణి తెలిపారు. మన కార్యాలయంలో రెండు నెలల క్రిందట,పెండేకల్లు వీఆర్వో మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తుండగా క్రింద పడిపోవడంతో,తలకు తీవ్ర గాయం ఏర్పడి మరణించిన దుర్ఘటన జరిగింది. ఇటువంటి దుర్ఘటనలు మళ్ళీ మళ్ళీ జరగకుండా ఉండేందుకు భద్రతా చర్యలు తీసుకోవడం అత్యవసరం కాబట్టి,ఇకపై కార్యాలయంలో పనిచేసే సిబ్బంది మోటార్ సైకిల్ పై కార్యాలయానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ఇక ఈ మార్పు ఇతరులకు చెప్పేముందు,మన కార్యాలయం నుండి ప్రారంభం కావాలి అని ఈ ఆదేశాలను పాటించకుండా హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ నడిపినట్లు గమనించి నట్లయితే సంబంధిత సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడును. మరీ అవసరమైతే జీతం నిలిపి వేయుటకు కూడా చర్యలు తీసుకోబడును అని అన్నారు. కార్యాలయ సిబ్బంది అందరూ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని తహసీల్దార్ తెలిపారు.

# అందరి సహకారంతోనే మున్సిపాలిటీ అభివృద్ధి కి కృషిచేశా

**మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి.**

**బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పలువురు కౌన్సిలర్లు.**

**చివరి కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లను సన్మానించిన కమిషనర్ సిబ్బంది.**

**నందికొట్కూరు మార్చి 16 ( నంది పత్రిక )** మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చైర్మన్గా ఎన్నికైన నాటి నుండి కౌన్సిలర్ల సహకారంతో సీసీ రోడ్లు డ్రైనేజ్ కాలువలు, మంచినీటి సౌకర్యం కోసం త్రాగునీటి ట్యాంకులు, షాది ఖానా, కేజీ రహదారిపై డివైడర్లు, లైటింగ్ ఏర్పాటు కు కృషి మరియు పలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, ప్రజా సంతృప్తికరమైన సేవలను చైర్మన్గా ప్రజలకు అందించడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని జై కిసాన్ పార్క్ నందు మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో నందికొట్కూరు పురపాలక సంఘం చివరి కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా వైస్ చైర్మన్ రబ్బాని , కౌన్సిలర్లు చిన్న రాజు, రావుఫ్, షేక్ నాయబ్, చాంద్ బాషా,జాకీర్ హుస్సేన్, లాలూ ప్రసాద్ పలువురు తమ వార్డులో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ సహకరించిన మున్సిపల్ చైర్మన్ మరియు కమిషనర్ మరియు వారి వారి రాజకీయ నేతలకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఒకటో వార్డు కౌన్సిలర్ చిన్న రాజు మాట్లాడుతూ తమ వార్డు నందు మహిళలు ఎదుర్కొంటున్న సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని కౌన్సిల్ దృష్టికి తీసుకువస్తూ కమిషనర్ కు వివరిస్తూ మహిళల ఆకాంక్ష నెరవేర్చాలని కోరారు. అందుకు కమిషనర్ తప్పకుండా నెరవేరుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. అదేవిధంగా కౌన్సిలర్ షేక్ నాయబ్, రాహుఫ్, చాంద్ బాషా లు మాట్లాడుతున మాకు కౌన్సిలర్ గా అవకాశం ఇచ్చిన బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎన్నుకున్న ప్రజలకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి పనులు చేయడం జరిగిందని సంతృప్తికరమైన ప్రజాసేవ కొనసాగించడం జరిగిందని వారు తెలిపారు. ఎల్లవేళలా తమ వార్డులోనే ప్రజల సమస్యలపై నిరంతరం శ్రమిస్తుంటామని, డంపు యార్డ్ మరియు పాత బస్టాండ్ లో ఉన్న ట్రాఫిక్ సమస్యపై కమిషనర్ ప్రత్యేక దృష్టి గురించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. సహకరించిన మున్సిపాలిటీ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వైస్ చైర్మన్ రబ్బాని, రెండో వార్డు కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ కౌన్సిలర్ గా తమ వార్డులోనే




అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అందుకు సహకరించిన రాజకీయ నేతలకు ప్రస్తుతం ఎమ్మెల్యే గిత్త జయ సూర్యకు, టిడిపి నేత మండ్రా శివానందరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చివరి కౌన్సిల్ సమావేశం వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ వివిధ వార్డుల అభివృద్ధికి అందరి కృషి సహకారం మరువలేనిది అన్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ఎల్లప్పుడు ప్రజాసేవకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. : చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల కు ఘన సన్మానం : కౌన్సిలర్ల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో కమిషనర్ వెంకటరామిరెడ్డి, ఆర్వో, మేనేజర్,డిఈ,ఏఈ, టీ పిఓ, లతో కలిసి చైర్మన్ సుధాకర్ రెడ్డిని, వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని లతో పాటుగా కౌన్సిలర్లను కో ఆప్షన్ మెంబెర్స్ శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ గఫార్ లను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పది పరీక్షలు

**-ప్రశాంతంగా పది పరీక్షల నిర్వహణ**



**కొత్తపల్లి - నంది పత్రిక:** 2025-26 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభం అయ్యాయి. విద్యార్థులు గంట ముందె పరీక్షా కేంద్రాలకు చేరుకొన్నారు. మొదటి రోజు తెలుగు పరీక్షను విద్యార్థులు ఎంతో ప్రశాంతంగా రాశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి మాస్ కాపీంగ్, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీవారు 144 సెక్షన్ అమలు చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని తహసీల్దార్ ఉమారాణి, ఆత్మకూరు సీఐ మహేశ్వర రెడ్డి తనిఖీ చేశారు. విద్యార్థులు మాస్ కాపింగ్కు పాల్పడకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. అదేవిదంగా విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అక్కడి సిబ్బందికి సూచించారు. మండలంలోని రెండు పరీక్షా కేంద్రాలకు 247 తెలుగు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా కొత్తపల్లి పరీక్ష కేంద్రం నందు 156 మంది విద్యార్థులు. గోకవరం పరీక్ష కేంద్రం నందు 91 మందికి గాను 86 మంది హాజరు కాగా 5 మంది విద్యార్థులు గై హాజరు అయినట్లు చీఫ్ ఎగ్జామినర్లు సుబ్బారెడ్డి, వెంకటస్వామిలు తెలిపారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 75 ఫిర్యాదులు...

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం...... జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్.**



**నంద్యాల క్రైం, మార్చి16(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 16-03-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 75 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఫిర్యాదుదారులతో ముఖాముఖిగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ఫిర్యాదులలో కొన్ని....**

1). బనగానపల్లె గ్రామానికి చెందిన గోపాల్ అను వ్యక్తి బియ్యం వ్యాపారం చేస్తున్నానని నన్ను నమ్మించి బియ్యం బస్తాలు తీసుకొని వెళ్లి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు నాకు న్యాయం చేయండని వెలుగోడు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పీ ఫిర్యాదు చేశారు.

2). నాకు సంబంధించిన రెండు ఎకరాల పొలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించి పొలం దగ్గరికి వస్తే చంపుతానని మహాపతిరావు,రమేష్ ,యశోద ,అనువారు బెదిరిస్తున్నారని నాకు న్యాయం చేయండని కరివేన గ్రామానికి చెందిన జయమ్మ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3). నా ఇంటిని నరేష్ అనే వ్యక్తికి బాడుగకు ఇవ్వడం జరిగింది. 11 నెలలుగా బాడుగ ఇవ్వకుండా ఇల్లు ఖాళీ చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని న్యాయం చేయండని బిలకలగూడూరు గ్రామానికి చెందిన సుధాకర్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు

4). అయ్యలూరుమెట్ట నందు

నూతనంగా నిర్మించుచున్న హెబ్రోన్ ప్రేయర్ హౌస్ ప్రార్థన మందిరం నందు సుమారు 1,20,000/- విలువచేసే కరెంటు వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకుని పోయినారని న్యాయం చేయండని పాస్టర్ ప్రసన్నకుమార్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

## మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా ప్రదోషకాలం నందీశ్వరాభిషేకం



**మహానంది మార్చి 16 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో ప్రదోషకాల నందీశ్వరాభిషేకం మహా వైభవంగా నిర్వహించారు. ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ప్రదోష ఫాల్గుణ బహుళ త్రయోదశి మహా పర్వదినం సందర్భంగా మహానందీశ్వర స్వామివారి గర్భాలయం ఎదురుగా కొలువైన నందీశ్వరునికి విశేష పూజలు నిర్వహించారు. వేదపండితులు, అర్చకులు ముందుగా నందీశ్వరునికి గణపతి పూజ, పుణ్యాహవాచనం , అధాంగ పూజ,వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో విశేష ద్రవ్యభిషేకం,అలంకార,హారతి పూజలు నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు ప్రారంభం..

### పోలీస్ బందోబస్తు మధ్య పరీక్షలు..





**మహానంది, మార్చి 16 (నంది పత్రిక):–** మహానంది మండలంలో ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభం కానుండగా విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఉదయం 8 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకొని తమ హాల్ టికెట్ నెంబర్లను పరిశీలించుకున్నారు. అనంతరం కేటాయించిన సమయానికి పరీక్ష కేంద్రాల గదులలోకి వెళ్లారు. మండలంలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 227 మంది విద్యార్థులకు గాను 225 మంది విద్యార్థులు, గాజులపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 127 మంది విద్యార్థులు గాను 124 మంది , క్రీస్తు జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 173 మందికి గాను 173 మంది హాజరైనట్లు ఎంఈఓ రామసుబ్బయ్య తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి,పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి గుంపులుగా చేరడాన్ని నిషేధించామన్నారు.

## విద్యుత్ దీపకాంతులతో దేదీప్యమానంగా వెలుగొందుతున్న మహానంది



**మహానంది మార్చి 16 (నంది పత్రిక):–** మహానంది పుణ్యక్షేత్రం విద్యుత్ దీపకాంతులతో దేదీప్యమానంగా వెలుగొందుతుంది. ఈవో నల్లకాలువ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఆలయ గోపురాలు, ఆలయ ప్రాంతమంతా ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణలతో సర్వాంగ సుందరంగా అలంకరింపజేశారు. విద్యుత్ దీపాలంకరణలతో ఆలయం కొత్త శోభను సంతరించుకొని కళకళలాడుతోంది.

## పశ్చిమగోదావరి జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం

### 132 పరీక్షా కేంద్రాల్లో 24,127 మంది విద్యార్థులు హాజరు

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: బ్యూరో చీఫ్ మార్చి 16 నంది పత్రిక.** పశ్చిమగోదావరి జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. భీమవరం పట్టణంలోని పి.ఎస్.ఎం బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణను పరిశీలించి, హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి, మెడికల్ క్యాంపు, సిట్టింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నగరాన్ని మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 132 పరీక్షా కేంద్రాల్లో 24,127 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఆమె వెల్లడించారు. పరీక్షల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేసి పరీక్షా కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా పరీక్షల నిర్వహణ కోసం సుమారు 1600 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు మరియు సిబ్బంది నియమించబడినట్లు తెలిపారు. ట్రాన్స్పోర్ట్, వైద్య ఆరోగ్య, రెవెన్యూ, పోలీస్, విద్యాశాఖల సమన్వయంతో పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, ఫ్యాన్లు మరియు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. పరీక్షల సమయంలో మాస్ కాపీయింగ్ వంటి అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఇవ్వకూడదని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో క్రమశిక్షణతో, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. ఈ సందర్భంలో డీఈవో ఇ.నారాయణ, చీఫ్ సూపరింటెండెంట్, తదితరులు ఉన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లాలో వయోజన అక్షరాస్యత పరీక్షలో నూరు శాతం పైగా ఉత్తీర్ణత

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 16 నంది పత్రిక** అక్షరాంధ్రా కార్యక్రమంలో భాగంగా మార్చి,15 ఆదివారం రోజున నిరక్షరాస్య వయోజనుల కోసం ప్రాథమిక స్థాయి భాష మరియు గణిత నైపుణ్యాల అంచనా పరీక్ష ను పశ్చిమగోదావరి జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సోమవారం పి.జి.ఆర్.ఎస్ సమావేశంలో తెలియచేశారు. ఈ పరీక్షకు మొత్తం 68,865 మంది నమోదు చేసుకోగా, వారిలో 68849 మంది ఆదివారం పరీక్షకు హాజరయ్యారని, 16 మంది వివిధ కారణాలతో గైర్హాజరు అవ్వడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరైన 68,849 మంది ఉత్తీర్ణత సాధించి, 100% శాతం విజయం సాధించారన్నారు. జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి అర్హుడికి అక్షరాస్యత కల్పించే దిశగా ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే ఈ అక్షరాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయుటలో సహకరించినటువంటి ముందుండి నడిపించినటువంటి జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే జిల్లాస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయిలో పనిచేసినటువంటి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ చేశారు.

# కృష్ణమ్మ ఒడిని వీడుతున్న సంగమేశ్వరాలయం

### -మరో వారం రోజుల్లో పూర్తిగా జలాధివాసం వీడనున్న సంగమేశ్వరాలయం





**కొత్తపల్లి - నంది పత్రిక :** గత ఏడాది జూన్ నెలచివరి రోజుల్లో ప్రాచీన సంగమేశ్వరాలయం శ్రీశైలం వెనుకజలాలైన కృష్ణాజలాలలో జలాదివాసం అయింది. అయితే రోజురోజు శ్రీశైలం జలాశయం నీటిమట్టం తగ్గుముఖం పడుతుంది. దీంతో సోమవారం జలాశయం నీటిమట్టం 843 అడుగులకు చేరుకుంది. నీటి మట్టం తగ్గడంతో సప్తనదీ సంగమ ప్రాంతంలో వెలసిన ప్రాచీన సంగమేశ్వరాలయం క్రమేపీ కృష్ణమ్మ ఒడిని వీడుతుంది. ఆలయం చుట్టూ ఉన్న ప్రహరి గోడక్రింది బాగం వరకు నీటిమట్టం ఉంది. దీంతో ముఖమంటపం క్రిందిభాగంలో నీరు ఉంది. మరో వారం రోజుల్లో పూర్తి స్థాయిలో సంగమేశ్వరాలయం జలాధివాసం వీడనున్నాడు. కాగా ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీశైలం వెళ్లే కన్నడ భక్తులు ఈ ఏడాది అధిక సంఖ్యలో సంగమేశ్వరాలయాన్ని చూసేందుకు రావడం విశేషం. వచ్చిన కర్ణాటక భక్తులు ఆయల పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ ఆధ్వర్యంలో వచ్చిన కన్నడ భక్తులకు ప్రత్యేక పూజలు చేశారు

## పవిత్ర రంజాన్ మాసంలో పేద ప్రజలకు రంజాన్ తొఫా పంపిణీ దేవుడిచ్చిన వరం

### సమాజంలో ప్రతి ఒక్కరు పేదలకు సహాయం చేయండి.

### 100 మందికి జిఎం ఫర్నిచర్ షోరూం అధినేత గౌస్ భాష రంజాన్ తొఫా పంపిణీ.






**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 16 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో పవిత్ర రంజాన్ మాసంలో పేద ప్రజలకు రంజాన్ తొఫా పంపిణీ చేయడం దేవుడిచ్చిన వరమని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి,టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్ పేర్కొన్నారు.నంద్యాల పట్టణం పద్మావతి నగర్‌లోనీ జిఎం ఫర్నిచర్ యజమాని గౌస్ భాష ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది తులసిరెడ్డి,ఎం.ఎం.డి.ఫిరోజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రంజాన్ పవిత్ర నెలలో పేద ప్రజలకు సహాయం దేవుడిచ్చిన వరం అన్నారు. తమ సంపాదనలో కొంత భాగాన్ని అవసరమైన వారికి పంచాలని ఉద్దేశంతోనే రంజాన్ తోఫా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిఎం ఫర్నిచర్ యజమాని కి అభినందనలు తెలిపారు.సమాజంలో ప్రస్తుతం ప్రతి ఒక్కరు తాము సంపాదించిన ఆదాయం లో 10 శాతం పేదలకు సహాయం చేయడానికి ముందుకు రావడం శుభపరిణామం అన్నారు.జిఎం ఫర్నిచర్ షో రూమ్ అధినేత గౌస్ భాష మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పేదలకు సహాయం చేయాలని ఖురాన్ లో ఉందన్నారు.దేవుడి దయవల్ల నాకు కలిగిన దాంట్లో ప్రస్తుతం ఈ ఏడాది 100 మందికి పండుగకు అవసరం అయ్యే 21 నిత్యావసర వస్తువులు అందిస్తున్నామని అన్నారు.ప్రతి ఒక్కరు వారు సంపాదించిన డబ్బు తో పడి మందికి సహాయం చేయాలన్నారు.దేవుడి దయతో ఈ ఏడాది 100 మందికి పంపిణీ చేస్తున్నానని ,వచ్చే రంజాన్ పండుగకు 300 మందికి పంపిణీ చేసే భాగ్యం ఆ దేవుడు కల్పించాలని కోరారు.సేవా చేసే తృప్తి మరే దాంట్లో ఉండదన్నారు.ఈ కార్యక్రమంలో బుగ్గ రాముడు,బుగ్గ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోలు అండ్ పప్పా - ఫస్ట్ ఎయిడ్ ఫర్ ఎవరీ హోమ్" పుస్తకం ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

### పుస్తక రచయిత డాక్టర్ జావేద్ కు అభినందన



**అమరావతి, మార్చి16. నంది పత్రిక** :విజయవాడలోని ఏ- కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన రాష్ట్రస్థాయి దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమంలో "గోలు అండ్ పప్పా - ఫస్ట్ ఎయిడ్ ఫర్ ఎవరీ హోమ్" అనే పుస్తకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో ప్రథమ చికిత్స ( ఫస్ట్ ఎయిడ్ )గురించి అందరికీ అర్థమయ్యేలా కథల రూపంలో చక్కగా వివరించినందుకు పుస్తక రచయిత డాక్టర్.జావేద్ అష్రఫ్ ను చంద్రబాబు అభినందించారు.న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఇంటా బయట ప్రమాదాలు లేదా ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు నిపుణుడైన డాక్టర్ దగ్గరకు లేదా ఆసుపత్రికి తీసుకెళ్లేదాక పేషంటును రక్షించడానికి అవసరమైన ప్రథమ చికిత్సను కథల రూపంలో పిల్లలకు వివరించడం చాలా బాగుందన్నారు. ఈ పుస్తకం ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరి దగ్గర ఉండవలసిన పుస్తకమని అన్నారు. ఈ పుస్తకం చదివిన వారిలో ఆత్మ విశ్వాసం పెరిగి ఇంటి వారిని బయటివారిని రక్షించడానికి ముందుకువస్తారన్నారు. కార్యక్రమం అనంతరం డాక్టర్ జావేద్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో కుటుంబాలు చిన్నవైపోయాయని, ఏదైనా జరిగితే ఆదుకునే వాళ్లు కరువైనారని, అలాగే సరైన అవగాహనలేనందువల్ల దారిలో ఎవరైనా పడిపోతే ఏమిచేయాలో తెలియక చాలామంది ప్రేక్షకులుగా ఉండిపోతున్నారని అన్నారు. అందువల్ల ప్రజల్లో ప్రథమ చికిత్స పట్ల అవగాహన పెంపొందించి వారు అవసరమైనపుడు తమ వాళ్లకు, ఇతరులకు సహాయపడేలా చూడాలనే ఉద్దేశ్యంతోనే తాను అందరికీ అర్థమయ్యేలా కథలరూపంలో ప్రథమ చికిత్సపై ఈ పుస్తకాన్ని రచించడం జరిగిందని పేర్కొన్నారు.తన పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రోత్సహించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి ఫరూక్ లకు డాక్టర్ జావేద్ కృతజ్ఞతలు తెలిపారు.

## మహానంది క్షేత్రంలో వైభవంగా స్వామివారి పల్లకి సేవ

**మహానంది మార్చి 16 (నంది పత్రిక):–** మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.సోమవారం సందర్భంగా ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాకారంలో మేళా తాళాల నడుమ వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి సేవలో తరించారు.





## రైతుల ప్రజల సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలి.

### -ఘనంగా అమరజీవిపొట్టి శ్రీరాములు జయంతి



**కొత్తపల్లి - నంది పత్రిక:** రైతుల, ప్రజల సమస్యలను అధికారులు వెనువెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు మండల స్థాయి అధికారులతో ప్రజా సమస్యల పరిష్కారవేధిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా ముగ్గురు రైతుల నుంచి భూముల సర్వే కోసం ధరఖాస్తులు వచ్చాయన్నారు. అనంతరం వీఆర్వోలతో సమావేశం నిర్వహించి అధికారులు ప్రజల, రైతుల భూముల సమస్యలను తెలిసిన వెంటన పరిష్కారం చేయాలన్నారు. ఎవ్వరైతే సమస్యలను నిర్లక్ష్యం చేస్తారో వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని చెప్పారు.

**ఘనంగా పొట్టిశ్రీరాములు జయంతి** స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ ఉమారాణి సిబ్బందితో కలసి అమజీవీ పొట్టి శ్రీరాములు 126వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా తెలుగు మాట్లాడేవారికోసం 1952 సంవత్సరంలో 58 రోజులపాటు ఉపవాసం ఉండి ప్రత్యేక రాష్ట్రం కోసం తనజీవితాన్ని త్యాగంచేసిన వ్యక్తి అని కొనియాడారు. అదేవిధంగా ఉప్పుసత్యాగ్రహద, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని దళితుల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన గోప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు కార్యక్రమంలో డీప్యూటీ తహసీల్దార్లు పెద్దన్న, అరుణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా వ్యాప్తంగా అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా......

### నంద్యాల పట్టణ శివారు ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న కేసులో నమోదు...





**నంద్యాల క్రైం, మార్చి16(నంది పత్రిక):–** నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలుమేరకు జిల్లా వ్యాప్తంగా అటవీ పరిసర ప్రాంతాల్లో , గ్రామ/ పట్టణ శివారు ప్రాంతాలలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసేందుకు, చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసు శాఖ ప్రత్యేక డ్రోన్ పర్యవేక్షణ నిర్వహించింది. గ్రామ / పట్టణ శివారు ప్రాంతాలలో అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, మరియు ప్రజా భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సోమవారం నంద్యాల తాలూకా, నంద్యాల వన్ టౌన్, జూపాడుబంగ్లా మొదలగు పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్ ద్వారా పరిశీలించగా కొందరు వ్యక్తులు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించుచుండగా వారిని గుర్తించి కేసులో నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటువంటి డ్రోన్ పర్యవేక్షణలు తరచుగా నిర్వహించడం ద్వారా జిల్లాలో అసాంఘిక, చట్ట వ్యతిరేక ,నేర కార్యకలాపాలను అరికట్టడం జరుగుతుందని, మీ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో అనుమానాస్పద వ్యక్తులు మరియు అనుమానాస్పద కదలికలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# మేడమ్ నీటి సమస్యను తీర్చండీ



**కొత్తపల్లి - నంది పత్రిక:** త్రాగు నీటి సమస్యను తీర్చాలంటూ సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మేరికి కొత్తపల్లి గ్రామ మహిళలు తెలిపారు. గతవారం రోజుల నుంచి పోలీసు స్టేషన్ దగ్గర్లోని ఎస్సీకాలనీలో, ప్రదాన రహదారి వెంట ఉన్న ఇళ్లకు త్రాగు నీరు రావడం లేదని, కొత్త పైపులైన్ వేసి 5 రోజులు అవుతున్నా నీరు సరఫరా అవ్వడంలేదని ఆవేధన వ్యక్తం చేశారు. త్రాగు సమస్యతీర్చి నీరు సరఫరా చేయాలని ఎంపీడీఓకు మొరపెట్టుకున్నారు. స్పందించిన ఎంపీడీఓ రెండురోజుల్లో నీటి సమస్యలేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. వేసవిలో ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## సి ఎం చంద్రబాబు నాయుడు కు మక్కనుండి తెప్పించిన జ్ఞాపిక బహూకరణ



**కడప బ్యూరో చీప్ మార్చి 16, నంది పత్రిక** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్ అమీర్ బాబు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఘనంగా సన్మానించి, ముక్కా నుండి ప్రత్యేకంగా తెప్పించిన జ్ఞాపికను బహూకరించారు. సోమవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. అనంతరంముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను వి ఎస్ అమీర్ బాబు ఘనంగా సన్మానించి, రంజన్ పండుగ విషయాలను ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది ఆంధ్ర రాష్ట్ర ముస్లిం సోదరులు, మైనార్టీ సోదరులు, ప్రభుత్వ అధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతికలతోఎఐ డిజిటల్ సేవలు

### - ఏ వో అమ్మిరున్నిసా బేగం



**కొత్తపల్లి - నంది పత్రిక:** రైతులకు వ్యవసాయం గిట్టుబాటుగా మారడానికి నూతన సాంకేతికలతో ఎఐ డిజిటల్ సేవలు వినియోగించవలసి ఉంటుందని అమీరున్నిసా బేగం తెలిపారు సోమవారం మండలం కేంద్రలో నీ కొత్తపల్లి గ్రామాలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా రైతు సేవ సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్లి కరపత్రాల ద్వారా రైతులకు అందిస్తున్న వివిధ వ్యవసాయ మరియు అనుబంధ శాఖల యొక్క పథకాల గురించి రైతులకు తెలియజేశారు రైతు నీ ఇంట్రెప్రెనేర్ గా చేయడం వల్ల రైతు కి వ్యవసాయం లో అధిక లాభాలు చేకూరతాయి అని మండల వ్యవసాయ అధికారి అన్నారు కార్యక్రమంలో నాగంపల్లి సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు, రైతు సేవ సిబ్బంది జావీద్ , వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసులు,రైతులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com